ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025



# మేడారంలో మినీ వైభవం

మినీ జాతరకు జనం పోటెత్తుతున్నారు. లక్షలాది భక్తులు మేడారం బాట పడుతున్నారు. బుధవారం మండమెలిగే పండుగతో ఆరంభమైన చిన్నజాతరలో రెండోరోజైన గురువారం వివిధ ప్రాంతాల నుంచి సుమారు 4లక్షల మంది భక్తులు తరలొచ్చారని అధికారులు తెలిపారు. తొలుత జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి.. కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్న అనంతరం సమ్మక్క-సారలమ్మలకు జేజేలు పలుకుతూ డోలు వాయిద్యాల మధ్య గద్దెలకు చేరుకుంటున్నారు. ఎత్తు బంగారం (బెల్లం)తోపాటు పూలు, పండ్లు, పుసుపు, కుంకుమ, చీర, సారె, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. లక్షలాది భక్తజనంతో మేడారం గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. తల్లుల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇక రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

- తాడ్వాయి, ఆంధ్రజ్యోతి

- రద్దీగా మారిన తల్లుల గద్దెల ప్రాంగణం
- భక్తులకు సౌకర్యాలు కల్పించిన అధికారులు

చిన్నజాతరకు పోటెత్తుతున్న భక్తజనం 7

వనదేవతలను దర్శించుకుంటున్న మంత్రి సీతక్క

గద్దెల నుంచి వడ్డెలు వెళుతున్న క్రమంలో సంతు పడుతున్న భక్తులు

గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ

భక్తురాలి పూనకం


# దేవాలయాలను ఆధ్యాత్మిక నిలయాలుగా మారుస్తాం..

- దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- తెలంగాణ అర్చక సమాఖ్య నాయకులతో సమావేశం



మంత్రి సురేఖకు డైరీ బహూకరిస్తున్న అర్చకులు

హనుమకొండ కల్చరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాలను పవిత్ర భావన కలిగేలా ఆధ్యాత్మిక నిలయాలుగా మార్చనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం హనుమకొండలోని ఆమె స్వగృహంలో తెలంగాణ అర్చక సమాఖ్య ముఖ్య నాయకులతో దేవాలయాల స్థితిగతులు, ఇతర అంశాలపై ఆమె సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. భక్తులకు, భగవంతుడికి అనుసంధానంగా ఆలయాలు పని చేయాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఆలయాలకు సంబంధించి ఉన్న భూములను అన్యాక్రాంతం కాకుండా వాటి పరిరక్షణకు రాష్ట్రస్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్యాక్రాంతమైన భూములను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొచ్చి వాటిని కూడా ఆలయాలకు స్థిరమైన ఆదాయ వనరుగా మార్చే ప్రణాళికను పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు. దేవాదాయ శాఖకు ఉపయోగంలో లేని భూములను మొదటి విడతలో సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి సంబంధిత ఆలయానికి స్థిర ఆదాయ వనరుగా మార్చే ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆలయాల్లో భక్తులు కొట్టే కొబ్బరికాయలను కూడా సేకరించి పవిత్రమైన కొబ్బరినూనెను తెలంగాణ సమాజానికి అందించేలా తద్వారా కొంత ఆదాయం ఆలయాలకు వచ్చేలా ప్రణాళికను పరిశీలిస్తున్న మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా చెప్పారు. మూడు రకాలైన వేతన విధానంతో ఆలయ అర్చక సిబ్బంది జీతాలు, మిగతా ఇతర ఉద్యోగుల వలే 1వ తేదీన రాకపోవడంవల్ల అర్చకులు, సిబ్బంది ప్రతీ నెల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని అర్చక నేతలు మంత్రి దృష్టికి తీసుకుపోగా వేతన విధానం కూడా అనుకూలంగా మార్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించినట్లు అర్చక ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ చెప్పారు. మంత్రితో సమావేశమైన నేతలలో అర్చక జాక్ రాష్ట్ర కన్వీనర్ డీవీఆర్.శర్మ, ప్రధాన కార్యదర్శి దుండిగల్ ఆనంద్‌శర్మ, అర్చక ఉద్యోగ జాక్ అస్థాన పంచాంగ కర్త డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



# బరిలో 19 మంది

తేలిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల లెక్క

- నామినేషన్లు ఉపసంహరించుకున్న ముగ్గురు
- 27న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు
- 12 జిల్లాల్లో ప్రచారంపై అభ్యర్థులు, నాయకుల దృష్టి
- మద్దతుపై ఎటూ తేల్చని కాంగ్రెస్, బీఆర్ఎస్

6

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో మరో ప్రధాన అంకం పూర్తయ్యింది. గురువారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగా.. బరిలో నిలిచే అభ్యర్థుల లెక్కతేలింది. మొత్తం 23మంది నామినేషన్లు దాఖలు చేయగా.. పరిశీలనలో ఒకరి నామపత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఇక గురువారం ముగ్గురు అభ్యర్థులు పోటీ నుంచి ఉపసంహరించుకోగా 19మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ అభ్యర్థుల్లో బీజేపీ ప్రత్యక్ష్యంగా అభ్యర్థిని పోటీకి దించగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను బరిలో దించలేదు. ఎవరికి మద్దతిచ్చేది కూడా ప్రకటించలేదు. ఇక ఈ నెల 27న పోలింగ్ జరగనుండగా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

# రేషన్‌కార్డులపై ఆశలు


దరఖాస్తుల స్వీకరణకు మళ్లీ అవకాశం

- మీసేవ కేంద్రాల్లో మార్పులు చేర్పులకు చాన్స్
- కేంద్రాలకు పెరుగుతున్న లబ్ధిదారుల తాకిడి
- కొత్త వారే చేసుకోవాలంటున్న అధికారులు

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డుల కోసం నూతనంగా దరఖాస్తులను స్వీకరించడానికి పౌరసరఫరాల శాఖ అవకాశం కల్పించింది. ఇందుకోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశాలు ఇచ్చింది. ఇందులో భాగంగా రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణకు వెబ్‌సైట్‌లో ఆప్షన్‌ను పునరుద్ధరించింది. కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం అనేకమంది నిరీక్షిస్తుండగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసింది. దీంతో పేదలలో ఆశలు చిగురించాయి. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. వీటి ఆధారంగా అర్హులైన వారి జాబితాను సంబంధిత అధికారులు రూపొందించి గ్రామసభల్లో వెల్లడించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారి కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో, కులగణన సందర్భంగా, కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకున్న వారే మళ్లీ తాజాగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. కొత్తకార్డు, కార్డులో చిరునామా ఇతర మార్పులు చేర్పుల కోసం, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుకునేందుకు అవకాశం కల్పించింది.

మీసేవ కేంద్రాలకు పరుగులు

రాష్ట్ర ప్రభుత్వం మీసేవ కేంద్రాల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులకు అవకాశం కల్పించడంతో అర్హులైన వారు మీసేవ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. నూతనంగా పెళ్లి అయిన వారు, పిల్లలు ఉన్నవారు ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డుల కోసం నిరీక్షించారు. ప్రభుత్వ ప్రకటనతో కొన్ని మీసేవ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించింది. వివిధ గ్రామాల్లో అధికారులు వెల్లడించిన జాబితాపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. జాబితాలో పేర్లురాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇదే అదనపుగా భావించిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు దరఖాస్తులదారుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అధికంగా డబ్బులు వసూలు చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. మీసేవ కేంద్రాల ద్వారా రూ.45 మాత్రమే తీసుకోవాల్సి ఉండగా సుమారు రూ.100నుంచి ఎక్కువగానే తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.



ఇప్పటికే నాలుగు సార్లు దరఖాస్తు చేశా..

గోనె రాజేందర్,
గంగదేవిపల్లి గ్రామం,
గీసుగొండ మండలం,
వరంగల్ జిల్లా



రేషన్‌కార్డులో మా ఇద్దరు చిన్నారుల పేర్లు చేర్చేందుకు ఇప్పటికే నాలుగుసార్లు దరఖాస్తు చేశాను. ప్రజాపాలన, కులగణన సందర్భంగా సైతం దరఖాస్తు పెట్టుకున్నా అయినా పేర్లు చేర్చలేదు. తాజాగా మళ్లీ మీసేవ కేంద్రాల్లో రేషన్‌కార్డులో మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో మళ్లీ దరఖాస్తు చేసుకున్నా. ఈసారైనా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్య సిబ్బంది సమయం పాటించాలి
- సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి
- వైద్యాధికారులతో కలెక్టర్ సత్యశారద సమీక్ష



వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎంజీఎం, ప్రాంతీయ కంటి ఆస్పత్రి, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి, ఆయుర్వేదిక్, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కాలేజ్, వర్ధన్నపేట తదితర ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు, సాధించిన లక్ష్యాలపై గురువారం కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మాతా, శిశు సంరక్షణ కేంద్రం, టీడయాగ్నోస్టిక్ హబ్, ఎంఎల్‌హెచ్‌పీ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలన్నారు. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆస్పత్రు ల్లోనే ప్రసవాలు జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ఆస్పత్రుల్లో అవ సరమైన వారికి మందులు అందుబాటులో ఉంచి, రోగులకు అందేలా చూడాలన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం ఫలితాలు ఆలస్యంగా అందుతున్నాయని, వీటిని తగ్గించి ఫలితాల రిపోర్టు త్వరితగతిన ఇచ్చేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. పరీక్షా నమూనాలు టీ హబ్ ద్వారా త్వరగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రులలో వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు సివిల్ వర్క్స్ కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని సూపరింటెం డెంట్‌కు చెప్పారు. ఎంజీఎం ఆస్పత్రిలో శవపరీక్షల కేంద్రం మరమ్మతుల ఏర్పాట్లపై సమీక్షించి అందులో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు కిశోర్, నర సింహస్వామి, భరత్ కుమార్, పద్మావతి, రాంమూర్తి, ఎ.శ్రీనివాస్, సత్యజిత్‌రే, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# కడియం అవకాశవాది



- స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక ఖాయం
- సమ్మక్క బ్యారేజీలో తట్టెడు మట్టి తీయలేదు..
- నిజాలతోనే కాంగ్రెస్ నైజాన్ని బయటపెడతాం
- బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జనగామ, పెంబర్తిలో పర్యటన

జనగామ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

6

## హామీలు నెరవేర్చడంలో సర్కారు విఫలం

- సర్కారుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది
- కాంగ్రెస్‌లోనూ అసమ్మతి మొదలు
- ఇప్పుడు ఎన్నికలొస్తే.. వంద సీట్లు గెలుస్తాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



6

# బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



సమావేశంలో మాట్లాడుతున్న నన్నపనేని నరేందర్

మట్టెవాడ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ డిమాండ్ చేశారు. వరంగల్ శివనగర్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడారు. బీసీ కుల గణన సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ బీసీ సమాజాన్ని మోసం చేసిందని ఆరోపించారు. కుల గణన సర్వే తప్పుల తడకగా సాగిందన్నారు. 2014లో సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతంలో ఉన్న బీసీలు 2024 కాంగ్రెస్ ప్రభుత్వ సర్వే 45.5 శాతం వచ్చిందని, పదేళ్ల కాలంలో బీసీ జనాభాలో ఇంత తేడా రావడంతో బీసీలను మోసం చేయడమేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలల అవుతున్నప్పటికీ బీసీ రిజర్వేషన్లపైన, బీసీ సబ్‌ప్లాన్‌పైన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయాలేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, బీసీ సబ్‌ప్లాన్ నిధులు, బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ, చేతివృత్తులకు సహాయం, ముదిరాజ్‌లను బీసీడీ నుంచి ఏకు మార్చడం, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, పవర్ లూమ్స్ సబ్సిడీ, కుల వృత్తులకు సబ్సిడీ టూల్ కిట్లు, రాష్ట్ర వ్యాప్తంగా దోబిగాడ్ల ఆధునీకరణ చేస్తామని హామీలిచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. బీసీలకు అన్యాయం జరుగుతుంటే బీసీ మంత్రి కొండా సురేఖ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం జరిగిందని, బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. బీసీ కుల గణన సర్వేలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తక్కువ చూపి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి బూటకపు సర్వేలు, అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. బీసీలందరూ ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేశ్ బాబు, మాజీ కార్పొరేటర్ తాళ్ల ఉమాదేవి, బీఆర్ఎస్ నాయకులు నీలం రాజ్‌కిశోర్, మోడం ప్రవీణ్, కుందారపు రాజేందర్, నిమ్మని సంతోష్, చిలివేరు పవన్, బాల మోహన్, మోహన్, ఆరె కటిక సంఘం జిల్లా అధ్యక్షుడు గోగికార్ రవీందర్, బీసీ కులాల సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

MONTFORT SCHOOL - CBSE
Darga Road, Fathimanagar, Kazipet, Hanumakonda.
Cell: 7901011255, 6303474352
WANTED
- High School: English, Hindi, Maths, Social
- Middle School: Hindi, Science
- Primary School: English, Social
- Pre-Primary: Nursery, LKG, UKG
Timings: 9am Written Test, Followed by an INTERVIEW and DEMO
Send your Resume to Email: montfortkazipet@gmail.com
Interview Date: 16-02-2025 (Sunday)

kotak
నోటీసు
మా వరంగల్ బ్రాంచ్ ని ఏప్రిల్ 2025లో గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నంబర్ 7-1-99/2, బాలసముద్రం రోడ్, హనుమకొండ – 506001 వరంగల్, తెలంగాణకు మారుతుందని ఇందుమూలంగా మీకు తెలియచేస్తున్నాము
ప్రస్తుతం ఉన్న లాకర్లు కూడా కొత్త చిరునామాకు మార్చబడును
ఏదైనా వివరాల కోసం బ్రాంచ్ మేనేజర్ను సంప్రదించండి.
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.

PM SHRI KENDRIYA VIDYALAYA WARANGAL
Near Rajiv Gruhakalpa, Battupalli, Kadipikonda Vill. Kazipet, Hanamkonda
WALK - IN - INTERVIEW
Eligible candidates are invited to attend a Walk-in Interview for preparing a panel of teachers for appointment on a CONTRACTUAL BASIS against vacancies for the session 2025-26 in the following categories:
Important Instructions:
- Candidates must bring original documents and a set of self-attested photocopies.
- Registration closes at 10:00 AM on 19.02.2025.
- Detailed eligibility criteria and the bio-data form can be accessed from the website https://warangal.kvs.ac.in
1. PGT (English, Hindi, Mathematics, Physics, Chemistry, Biology, Computer Science).
2. TGT (English, Hindi, Sanskrit, Mathematics, Science, Social Science), Primary Teachers (PRT)
3. Sports Coach, Vocational teacher in electrical and electronics, Educational Counselor, Computer Instructor, Special Educator, Yoga Instructor
Venue : PM SHRI KV WARANGAL, KADIPIKONDA.
Date : 19-02-2025 at 8:30 AM
Sd/- Principal

## జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక




జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైన విద్యార్థులతో వీసీ ప్రతాప్‌రెడ్డి, కోఆర్డినేటర్ ఈసం నారాయణ

కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు కేరళ తిరువనంతపురం పాలక్కడ్ లీడ్ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో జాతీయ సేవ పథకం రీజియన్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సమైక్యతా శిబిరానికి కేయూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం వారి వివరాలను కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ వెల్లడించారు. ఎంపికైన వారిలో బాజు శ్రీజ, జి.ప్రతాప్, జి.వికాస్ (బయో టెక్నాలజీ, కేయూ క్యాంపస్), షేక్ యాకూబ్ (యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, సుబేదారి), పి.శ్రేష్ఠ (కిట్స్ కళాశాల, హసన్‌పర్తి), ఎ.వినీల (పింగిళి మహిళ కళాశాల, వడ్డేపల్లి), జి.నిఖిత (కాకతీయ మహిళ డిగ్రీ కళాశాల, ఖమ్మం), జె.లలితకుమారి (వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల, కిషన్‌పుర), బి.శివకుమార్ (కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హనుమకొండ), రావుల శ్రీధర్ (ఎల్‌బీ కళాశాల, ములుగురోడ్డు, వరంగల్)లు ఎంపికైనట్లు వెల్లడించారు. వీరికి జాతీయ సేవ పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ.రజనీకుమార్ కంటింజెంట్ లీడర్‌గా వ్యవహరిస్తారు. కాగా, ఎంపికైన విద్యార్థులను గురువారం వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం, కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ తదితరులు అభినందించారు.

## రాజనీతి శాస్త్రంలో ప్రవీణ్‌కుమార్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కేయూ రాజనీతిశాస్త్ర విభాగం పరిశోధకుడు ఎం.శామ్యూల్ ప్రవీణ్‌కుమార్ డాక్టరేట్ సాధించారు. ఈ మేరక ు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రవీణ్‌కుమార్ 'చేంజింగ్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా - యూఎస్ రిలేషన్స్ - ఏ స్టడీ ఆఫ్ యూపీఏ గవర్నమెంట్స్ టెన్యూర్ (2004-2014)' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ ప్రకటించారు. కేయూ రాజనీ తిశాస్త్ర విభాగం రిటైర్డు ప్రొఫెసర్ పి.సమ్మాలాల్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. హనుమకొండ వడ్డేపల్లిలోని పింగళి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. 2011లో డిగ్రీ కళాశాలల అధ్యాపకులుగా నియమితులైన ప్రవీణ్‌కుమార్ పలు అంత ర్జాతీయ, జాతీయ సదస్సుల్లో విలువైన పరిశోధన పత్రాలను ప్రచురించారు. డాక్టరేట్ సాధించిన ప్రవీణ్‌కుమార్ పింగళి కళాశాల ప్రిన్సిపాల్ బి. చంద్రమౌళి, ఇతర అధ్యాపకులతో పాటు పలువురు అభినందించారు.

## ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు : సీపీ

### ఉప్పుగల్లులో ఇసుక పరివాహక ప్రాంతం పరిశీలన

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జనగామ జిల్లా జఫర్‌గ డ్ మండలం ఉప్పుగల్లు ఆకేరువాగు ఇసుక పరీవాహక ప్రాంతాలను పరిశీలిం చారు. వాగుల్లో, రైతుల భూముల శివారులో అక్రమ ఇసుక ర్యాంపులను, ఫిల్టర్ ఇసుక తయారీకి ఉపయోగించే పైపులు, మోటార్లను పరిశీలించారు. సీపీ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో ఇసుక అక్రమ తరలింపుపై ప్రత్యేక నిఘా వేసి ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పెంచుతూ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపడతామన్నారు. ఇసుకను తరలించడం వల్ల రైతుల పంట భూములు దెబ్బతినడమే కాకుండా భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదముంటుందన్నారు.

ఇసుక పరీవా హక ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు నిఘా వేసి అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట వర్ధన్నపేట ఏసీపీ అంబ టి నర్సయ్య, సీఐ కొమ్మూరి శ్రీనివాసరావు, జఫర్‌గఢ్ ఎస్‌ఐ బానోత్ రాంచరణ్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బరిలో 19 మంది

- తేలిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల లెక్క
- నామినేషన్లు ఉపసంహరించుకున్న ముగ్గురు
- 27న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు
- 12 జిల్లాల్లో ప్రచారంపై అభ్యర్థులు, నాయకుల దృష్టి
- మద్దతుపై ఎటూ తేల్చని కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో ఉండే అభ్యర్థుల లెక్కతేలింది. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయింది. ఇప్పటి వరకు మొత్తం 23మంది నామినేషన్లు వేశారు. పరిశీలనలో ఒకరి నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. గురువారం నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా ముగ్గురు అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో ఇక 19మంది అభ్యర్థులే బరిలో నిలిచారు. ప్రధానం ఉపాధ్యాయ సంఘాలతో పాటు బీజేపీ నుంచి కూడా టీచర్ ఎమ్మెల్సీ బరిలో ఉన్నారు. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రత్యక్షంగా పోటీ చేస్తుండగా, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ తమ అభ్యర్థులను బరిలో దించలేదు. ఇప్పటి వరకు ఎవరికి మద్దతు కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఈ రెండు పార్టీల మద్దతుపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తుండగా, ఈ నెల 27న ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

### ఎమ్మెల్సీ బరిలో 19 మంది అభ్యర్థులు

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు మిగిలారు. ఈ 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించగా, 23 మంది అభ్యర్థులు 50 సెట్లలో నామినేషన్లను వేశారు. 11న చేపట్టిన నామినేషన్ల పరిశీలనలో స్వతంత్ర అభ్యర్థి తుండు ఉపేందర్ తన నామినేషన్ పత్రాలపై సంతకం చేయనందున అయన నామినేషన్ తిరస్కరించినట్లుగా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి ప్రకటించారు. దీంతో బరిలో 22 మంది అభ్యర్థులు మిగలగా, గురువారం నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజు కావటంతో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, బండారు నాగరాజు, జి.కోటిరెడ్డి తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఇక 19మంది అభ్యర్థులే బరిలో నిలిచారు. వీరిలో యూటీఎఫ్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, బీజేపీ నుంచి పులి సరోత్తంరెడ్డి, టీపీఆర్‌టీయూ నుంచి గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయూ నుంచి పింగిళి శ్రీపాల్‌రెడ్డి, సీపీఎస్‌యూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి స్వతంత్ర్య అభ్యర్థులుగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సుందర్‌రాజ్, ఎల్.వెంకటేశ్వర్లు (ప్రజావాణి పార్టీ), అర్వ స్వాతి, కంటె సాయన్న, పన్నాల గోపాల్‌రెడ్డి, యేలె చంద్రమోహన్, చాలిక చంద్రశేఖర్, జంగిటి కైలాసం, జె.శంకర్, తలకోల పురుషోత్తంరెడ్డి, తాటికొండ వెంకటరాజయ్య, దామెర బాబురావు, బంక రాజు బరిలో నిలిచారు. 19 మందిలో నల్గొండ జిల్లాకు చెందిన అర్వ స్వాతి ఒక్కరే మహిళ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెం దిన ఏడుగురు టీచర్ ఎమ్మెల్సీ కోసం పోటీ పడుతున్నారు.

### కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మద్దతుపై అస్పష్టత

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుండగా, అధికార కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు మాత్రం ఎన్నికల్లో తమ అభ్యర్థులను బరిలో దించలేదు. అయితే 2019 ఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ, పీఆర్‌టీయూ అభ్యర్థిగా పోటీ చేసిన పూల రవీందర్‌కు బీఆర్‌ఎస్ మద్దతు ప్రకటించింది. యూటీఎఫ్ అభ్యర్థికి సీపీఎంతో పాటు కాంగ్రెస్ కూడా పరోక్షంగా సహకరించింది. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఇప్పటి వరకు ఎవరికి మద్దతు ఇవ్వకపోవటంతో గులాబీ కేడర్‌లో ఉత్కంఠగా మారింది. గతంలో నేరుగా మద్దతు ప్రకటించిన బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో మద్దతుపై స్పష్టత ఇవ్వకపోవటం చర్చనీయాంశంగా మారింది. అలాగే కాంగ్రెస్ కూడా ఇప్పటి వరకు ఎవరికి మద్దతు ప్రకటించలేదు. అయితే టీపీసీసీ అధికార ప్రతినిధిగా ఉన్న జి.హర్షవర్ధన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు మద్దతు వస్తున్నారు. మరో ఇద్దరుముగ్గురు అభ్యర్థులు కూడా కాంగ్రెస్ నేతల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అధిష్ఠానం ఎవరికి మద్దతు ఇస్తుందనే క్లారిటీ లేకపోవటంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ జెండాలు లేకుండా టీచర్ పోరు జరుగుతుందా అనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే బీజేపీ జెండాతో ఆ పార్టీ అభ్యర్థి ప్రచారం చేస్తుండటంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారుతుంది. ప్రధాన పార్టీలతో పాటు యూటీఎఫ్, పీఆర్‌టీయూ, టీపీఆర్‌టీయూ తదితర సంఘాలు కూడా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పలువురు స్వతంత్రులు కూడా టీజాక్, టీచర్ జాక్‌ల పేరుతో ఎన్నికల బరిలో తలపడుతున్నారు. మొత్తానికి ఎన్నికల బరిలో నిలిచేది ఎవరో తేలటంతో ఇక ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు.

### 27న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుండగా ఇందుకోసం యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికకు వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 12 కొత్త జిల్లాల్లో 191 మండలాల్లో 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 25,797మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 15,483మంది, మహిళలు 10,314మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా హనుమకొండ జిల్లాలో 5,215మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా సిద్ధిపేట జిల్లాలో 166మంది మాత్రమే ఉన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం నల్లగొండ కలెక్టరేట్‌కు బ్యాలెట్ బాక్సులను తరలించనున్నారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మార్చి 8వ తేదీ నాటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తికానుంది. నల్లగొండ కలెక్టర్ ఇలాత్రిపాఠి ఎన్నికల ప్రధాన అధికారి కాగా, అన్ని జిల్లాల్లో ఎన్నికల సహాయక అధికారులను నియమించారు. ఇప్పటికే ఆర్‌వోలు, ఏఆర్‌వోలతో పాటు పోలింగ్ సిబ్బందికి కూడా శిక్షణ ఇచ్చారు. బ్యాలెట్ పత్రాలతో ఓటింగ్ జరుగనుండటంతో పోలింగ్ సిబ్బందికి వీటిపై శిక్షణ ఇచ్చారు. పోలీసులు కూడా పోలింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు.

# కడియం అవకాశవాది

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక ఖాయం
- సమ్మక్క బ్యారేజీలో తట్టెడు మట్టి తీయలేదు
- నిజాలతోనే కాంగ్రెస్ నైజాన్ని బయట పెడతాం
- బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జనగామ, పెంబర్తిలో పర్యటన



పెంబర్తిలో పాపన్న విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

జనగామ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అవకాశవాది అని, పదవుల కోసం పార్టీ మారిన ఆయన్ను ప్రజలు క్షమించరని బీఆర్‌ఎస్‌నేత, ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. గురువారం జనగామ జిల్లా పర్యటనకొచ్చిన ఆమె యశ్వంతాపూర్‌లోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ మారి ఏడాదైనా ఘన్‌పూర్‌కు కడియం ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అద్భుతమైన తీర్పులు వస్తున్నాయని, న్యాయవ్యవస్థపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నుంచి ఎన్నికై పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరికి వ్యతిరేకంగా తీర్పు రావడం, తద్వారా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే సమ్మక్క-సారక్క బ్యారేజీ పనులు 95 శాతం పూర్తయ్యాయని, అధికారంలోకి వచ్చి ఏడాదైనా మిగిలిన 5 శాతం పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని కవిత విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో జరిగిన మోసం కడియం శ్రీహరికి తెలియదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి మిగిలిన 5 శాతాన్ని ఎందుకు చేయించలేకపోతున్నారని ప్రశ్నించారు. నాడు తెలంగాణ ఉద్యమం దెబ్బకు ఆఘమేఘాల మీద చంద్రబాబు వచ్చి దేవాదుల ప్రాజెక్టుకు పునాది వేసి వెళ్లారని, కానీ ఏళ్లుగా నిర్మాణం పూర్తి కాలేదన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే దేవాదుల పనులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. సమ్మక్క సారక్క బ్యారేజీలో ఏడాదిగా తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ పథకాలను నిలిపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. తులం బంగారం పేరుతో మహిళలను మోసం చేసి ఓట్లు వేయించుకుందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల ఏమైందని, కాలేజీ యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, దీంతో తప్పని పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఫీజులు చెల్లిస్తున్నారని కవిత విమర్శించారు. జనవరి 26 వరకు రైతు భరోసా డబ్బులు టకీటకీమంటూ పడతాయని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని, కానీ ఎక్కడా సంపూర్ణంగా వచ్చిన దాఖలాలు లేవన్నారు. అందరికీ రుణమాఫీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారని, కానీ ఎవరిని కదిలించినా రుణమాఫీ కాలేదనే చెబుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేవలం 10 శాతం కూడా ధాన్యం సేకరణ చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం అన్న పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆడిన అబద్ధాలను ఎండగడతామని, నిజంతోనే కాంగ్రెస్ పార్టీ నైజాన్ని బయటపెడతామని స్పష్టం చేశారు. సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్‌ఎస్ నేతలు క్యామ మల్లేశం, సేవెల్లి సంపత్, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, గద్దల నర్సింగరావు, బాల్దె సిద్ధిలింగం, బక్క నాగరాజు యాదవ్, కందుకూరి ప్రభాకర్, బాల్దె విజయ పాల్గొన్నారు.

### పెంబర్తి హస్తకళల కేంద్రం సందర్శన

జనగామ పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కవిత గురువారం జనగామ మండలం పెంబర్తిలోని హస్తకళల కేంద్రాన్ని సందర్శించారు. హస్తకళల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తయారు చేసి సిద్ధంగా ఉన్న హస్తకళలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. గ్రామంలో మహమ్మాయి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీఆర్‌ఎస్ నాయకుడు చిన్నబోయిన రాజును పరామర్శించారు. అనంతరం బీఆర్‌ఎస్ కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో జాగృతి నాయకుడు పసునూరి మురళి గృహ ప్రవేశానికి హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# హామీలు నెరవేర్చడంలో సర్కారు విఫలం

- సర్కారుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది
- ఇప్పుడు ఎన్నికలొస్తే.. వంద సీట్లు గెలుస్తాం
- బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని, దాంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఇప్పటికప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వస్తే బీఆర్‌ఎస్‌కు వందసీట్లు వస్తాయని బీఆర్‌ఎస్ సీనియర్‌నేత, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యలు చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెల్లికట్టె గ్రామశివారులో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, ఎమ్మెల్యేల్లోనూ అసమ్మతి పెరుగుతోందని, ఇప్పటికే 25మంది ఒక్కటయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందనడానికి ఇదే మొదటి సంకేతమన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని, అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా ఒక్కపైసా కూడా విడుదల చేయలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రతీ నెల గ్రామాలకు రూ.250కోట్ల పైగా నిధులు విడుదలయ్యేవని, ప్రస్తుతం నిధులు రావడం లేదని, పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను విడుదల చేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశం నిర్వహించి బీసీ కులగణన పూర్తి చేశాం.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామంటూ చెప్పిన అబద్ధాల సీఎం రేవంత్ రెడ్డి కులగణన తప్పుల తడక కావడంతో, మళ్లీ సర్వే అంటూ దాటవేస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆదాయం పడగొట్టి దోచుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పాలకుర్తి నియోజకవర్గంలో 6 ఎంపీపీ, 6 జడ్పీటీసీ స్థానాలు బీఆర్‌ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు, బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ సోమేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీను, వర్కింగ్‌ప్రెసిడెంట్ హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, గాంధీనాయక్, శామకూరి ఐలయ్య, కాలునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ తరగతుల షెడ్యూల్ విడుదల

కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంటీఎం, ఎంహెచ్‌ఆర్‌ఎం, ఎంసీఏ, ఎంబీఏ రెండో సెమిస్టర్ తరగతులు, పరీక్షల అల్మానాక్‌ను గురువారం కేయూ అకడమిక్ డీన్ జి.హన్మంతు విడుదల చేశారు. ఫిబ్రవరి 12 నుంచి తరగతులు ప్రారం భం అవుతాయని, మార్చి 3 నుంచి 16 వరకు మొదటి సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 2 నుంచి 4 వరకు మొదటి సెమిస్టర్ ఇంటర్నల్ పరీక్షలు, ఏప్రిల్ 28 నుంచి 30 వరకు రెండో సెమిస్టర్ ఇంటర్నల్ పరీక్షలు, మే 1 నుంచి 10 వరకు ఆన్‌లైన్ తరగతులు, మే 11 నుంచి 31 వర కు వేసవి సెలవులు, జూన్ 2న రీ ఓపెన్, జూలై 11 నుంచి రెండో సెమిస్టర్ పరీక్షలను నిర్వహిస్తామని అల్మానాక్‌లో పేర్కొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పరకాల, కమలాపూర్ పీఎస్‌ల పరిధిలో 1,19,600 విలువ చేసే 48 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను గురువారం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూ దన్ తెలిపారు. పరకాల పీఎస్ పరిధి చర్లపల్లిలోని తూర్పాటి శ్రీధర్ వద్ద 30, కమలాపూర్ పీఎస్ పరిధిలోని శనిగరంలో బండి శ్రీను నుంచి 18 క్వింటాళ్ల బియ్యంను స్వాధీనం చేసుకున్నారు.

### వరంగల్ మార్కెట్ ధరలు (రూ. వేలల్లో)

| పంట | క్వింటా గరిష్ఠం | క్వింటా కనిష్ఠం |
|---|---|---|
| మక్కలు (బిల్టీ రకం) | 2109 | 2100 |
| పల్లికాయ (సూక) | 6410 | 4600 |
| పల్లికాయ (పచ్చిది) | 4900 | 3100 |
| కందులు | 7160 | 5540 |
| పెసళ్లు | 6422 | 5645 |
| పత్తి | 6900 | 5800 |
| కొత్త పత్తి | - | - |
| పసుపు (కాడి) | 7677 | 6425 |
| పసుపు (గోల) | - | - |
| తేజ మిర్చి | 14000 | 9000 |
| తేజ ఏసీ | - | - |
| వండర్ హాట్ | 16000 | 11500 |
| యూఎస్341 | 13550 | 11500 |
| దేశీ ఏసీ | - | - |
| దీపిక | 16300 | 15245 |
| తాలు మిర్చి | 6500 | 3000 |


- వరంగల్ వ్యవసాయం

# వరంగల్ నిట్‌లో క్రీడా వేడుకలు

- ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహణ
- ఆల్ ఇండియా ఇంటర్ నిట్ టోర్నీకి ఏర్పాటు
- 22 ఎన్ఐటీల నుంచి పాల్గొననున్న 750 మంది క్రీడాకారులు



ఆల్ ఇండియా ఇంటర్ నిట్ టోర్నీ బ్రోచర్ విడుదల చేస్తున్న వరంగల్ నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి




హనుమకొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నిట్‌లో ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు క్రీడా వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆల్ ఇండియా ఇంటర్ నిట్ టోర్నమెంట్ కీలక క్రీడోత్సవానికి వరంగల్ నిట్ ఆతిథ్యమిస్తోంది. ఈ క్రీడాపోటీల్లో 22 ఎన్ఐటీల నుంచి 450 మంది పురుషులు, 350 మంది మహిళా క్రీడాకారిణులు పాల్గొనున్నారు. వాలీబాల్, యోగా, హ్యాండ్‌బాల్ విభాగాల్లో ఈ పోటీలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా గురువారం టోర్నమెంట్ బ్రోచర్‌ను వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి. శ్రీనివాసాచార్య, స్పోర్ట్స్ సెంటర్ హెడ్ ప్రొఫెసర్ పి.రవికుమార్, బోర్డ్ ఆఫ్ గవర్నర్ మెంబర్ ప్రొఫెసర్ డీవీఎస్ఎస్ శివశర్మ, సీనియర్ ఎస్ఏఎస్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రశాంత్, ఎస్ఏఎస్ ఆఫీసర్ డాక్టర్ డి.హరి హాజరయ్యారు. టోర్నమెంట్ నిర్వహణకు 60 మంది అధికారులతో పాటు మరో 30 మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి అధికారులను నియమించారు. పోటీల నిర్వహణకు ప్రత్యేక పరిశీలకుడిగా పుదుచ్చేరి నిట్ సీనియర్ ఎస్ఏఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.బాబు నియమితులయ్యారు. కాగా, విద్యార్థి ప్రతినిధులుగా స్పోర్ట్స్ సెక్రెటరీ అథర్వ పాండే, స్పోర్ట్స్ జాయింట్ సెక్రెటరీ శుభంగి ఠాకూర్, కోర్ టీం సభ్యులు హర్షిత సజ్జన్, అక్షత్ గుప్తా, భవిక్ జైన్ ఈ పాల్గొన్నారు. క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ మంచి వేదికగా నిలవనున్నది.


ఆంధ్రజ్యోతి Classifieds

**WANTED**
★ Wanted PRO'S/Agnets for MBBS, B.Tech abroad admissions. Contact : 8121554649
AJW-3281

**PLOTS FOR SALE**
★ G.V.Infra Projects ఆలేరులో నేషనల్ హైవే రోడ్ నుండి 1కి.మీ. దూరంలో Layout వెంచర్ కలదు. గజం : 10,000/-. సంప్రదించండి: 8790458767, 7287013905
AJW-226209

**వాచ్‌మెన్ కావలెను**
★ వాచ్‌మెన్ కావలెను. భార్యా భర్తలైన పరవాలేదు. వయస్సు : 50 సం॥ల లోపు ఉండాలి. రూం సౌకర్యం కలదు. స్టేషన్ రోడ్, వరంగల్. సంప్రదించండి: 9849018258, 8106307480
AJW-5768

**HOUSE FOR SALE**
★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గల హైవే వద్ద ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్రదించండి: 7660008666, 8309035091.
AJW-27732

**సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను**
★ హన్మకొండ, వరంగల్‌లోని షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్ కావలెను. జీతం : 12000-16000 సంప్రదించండి: 9000463426
AJW-226393

**TO - LET**
★ హన్మకొండ కాకాజి కాలనీ, వీణా మెడికేర్ ఎదురుగా మెయిన్ రోడ్‌కు 25x12 Feets గల షట్టర్ కిరాయికి ఇవ్వబడును. వివరాలకై సంప్రదించండి: 8341436060
AJW-226482

**SERVICES**
★ కపిల్ చిట్స్ లో బ్రోకెన్ చిట్స్ కలవు. ష్యూరిటీ పెట్టి స్పాట్ క్యాష్ ఇప్పించబడును ఆసక్తి గల వారు సంప్రదించండి : 8790379618
AJW-5767

**కిరాయికి ఇవ్వబడును**
★ ఎక్సైజ్ కాలనీలో 2BHK 2000చ॥గ॥ Car Parking గల ఇల్లు ఫ్యామిలికి మాత్రమే అద్దెకు ఇవ్వబడను. DIG Banglow ఎదురుగా. సంప్రదించండి: 9848038142
AJW-14300

**పాఠకులకు ముఖ్య గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

**ప్రకటనల కొరకు సంప్రదించండి**
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

3+2 స్కీం కలదు

# మేడారంలో మినీ వైభవం

- చిన్నజాతరకు పోటెత్తుతున్న భక్తజనం
- రద్దీగా మారిన తల్లుల గద్దెల ప్రాంగణం
- భక్తులకు సౌకర్యాలు కల్పించిన అధికారులు


స్నాన ఘట్టాల వద్ద పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు


గద్దెల వద్ద పూనకాలతో ఊగుతున్న భక్తులు


ఎదురుకోడి మొక్కులు సమర్పిస్తున్న భక్తురాలు


ఎత్తు బెల్లం(బంగారం)తో వస్తున్న భక్తురాలు

తాడ్వాయి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : చిన్నజాతరకు జనం పోటెత్తుతున్నారు. వనదేవతల ప్రాంగణాలు సందడిగా మారుతున్నాయి. మేడారం మినీ జాతర రెండో రోజైన గురువారం కూడా వైభవంగా జరిగింది. బుధవారం మండమెలిగె పండుగతో ప్రారంభమైన ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలొస్తున్నారు. గురువారం సుమారు 4లక్షల మంది వనదేవతలను దర్శించుకున్నారని అధికారులు తెలిపారు. భక్తులు ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి ఒడ్డున ఉన్న కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం సమ్మక్క-సారలమ్మలకు జేజేలు పలుకుతూ డోలు వాయిద్యాల మధ్య గద్దెల వద్దకు చేరుకున్నారు. క్యూలైన్ల ద్వారా తల్లులను దర్శించుకున్నారు. ఎత్తు బంగారం (బెల్లం)తోపాటు పూలు, పండ్లు, పసుపు కుంకుమ, చీర, సారె, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మినీ జాతరకు తరలొచ్చినే భక్తజనంతో మేడారం గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. తాడ్వాయి రహదారి వెంట శివరాంసాగర్ పరిసరాలు, చింతల్ క్రాస్‌రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, కన్నెపల్లి పరిసర ప్రాంతాల్లో వారు విడిది చేస్తున్నారు.

### జాగరణ అనంతరం..

బుధవారం మండమెలిగె కార్యక్రమంలో భాగంగా పూజారులు బుధవారం రాత్రి గద్దెల వద్ద జాగరణ చేశారు. గురువారం ఉదయం ఆ కార్యక్రమం ముగియగా.. రాత్రంతా గద్దెల ప్రాంగణంలో జాగరణ చేసిన పూజారులు ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య ఆధ్వర్యంలో తెల్లవారుజామున డోలు వాయిద్యాల మధ్య సమ్మక్కను మేడారంలోని గుడికి చేర్చారు. ప్రధాన పూజారి కాకా సారయ్య ఆధ్వర్యంలో సారలమ్మను కన్నెపల్లి గుడికి చేర్చారు. ఈ ఘట్టం అత్యంత కనులపండువగా జరగ్గా.. భక్తులు వారు నడుస్తుండగా సాగిలపడి సంతుపట్టారు.

### భక్తులకు పోలీసుల జాగ్రత్తలు

మేడారం చేరుకున్న భక్తులను పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పలు జాగ్రత్తలు చెబుతున్నారు. వనదేవతలను దర్శించుకున్న వారు వెనువెంటనే బయటకు వెళ్లిపోవాలని, ఆ ప్రదేశాన్ని ఖాళీ చేసి మిగతా వారికి కూడా అవకాశం కల్పించాలని మైకుల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు. వనదేవతలను దర్శించుకొనే సమయంలో రద్దీ కారణంగా దొంగతనాలు జరుగుతున్నాయని, భక్తులు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.


గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


జాగరణ అనంతరం గుడులకు వెళ్తున్న పూజారులు

### 24గంటల వైద్య సేవలు.. ముమ్మరంగా పారిశుధ్య పనులు

చిన్నజాతర సందర్భంగా మేడారంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. షిఫ్టుల వారీగా 24 గంటలూ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. గురువారం వరకు 1,260 మందికి వైద్య సేవలు అందిచినట్లు డాక్టర్లు తెలిపారు. అత్యవసర వైద్యం సైతం ఈ శిబిరంలో అందుబాటులో ఉందన్నారు. మొత్తం 22 మంది సేవలు అందిస్తున్నారని, 180 రకాల మందులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మేడారం మినీ జాతర సందర్భంగా డీపీవో దేవరాజ్ పర్యవేక్షణలో కార్మికులు పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎప్పటికప్పుడు జాతర పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. 400 మంది పారిశుధ్య కార్మికులు మేడారంలో నిరంతరంగా విధులు నిర్వర్తిస్తున్నారు. గద్దెల పరిసరాలను ఎప్పటికప్పుడు నీటితో శుభ్రం చేస్తూ భక్తులు వదిలిన వ్యర్థాలను తొలగిస్తున్నారు.

### భక్తులకు భగీరథ నీరు


సమ్మక్క- సారలమ్మల మినీ జాతర భక్తులకు మిషన్ భగీరథ అధికారులు తాగు నీరు అందుబాటులో ఉంచారు. క్యూలైన్లతోపాటు జాతర పరిసరాల్లో ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. సుమారు 30వేల మందికి తాగునీటిని అందించినట్టు అధికారులు తెలిపారు. పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించారు.

### 5 వేల మంది ఆర్టీసీ ప్రయాణం

మేడారం మినీ జాతరకు తరలివస్తున్న భక్తులకు టీజీఆర్టీసీ సేవలు అందిస్తోంది. భక్తులను మేడారం తీసుకొచ్చి తిరిగి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఈ రెండు రోజుల్లో సుమారు 100 బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది.

### వనదేవతలకు మంత్రి సీతక్క మొక్కులు

మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మలను రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గురువారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని తల్లులను వేడుకున్నానని ఆమె తెలిపారు.


మేడారంలో వన దేవతల దేవస్థానం వ్యూ

### ప్రళయాల నుంచి కాపాడింది వనదేవతలే : మంత్రి సీతక్క


మేడారంలో మాట్లాడుతున్న సీతక్క

తాడ్వాయి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం పరిసరాల్లో వచ్చిన ప్రళయాల నుంచి ప్రజలను కాపాడింది వన దేవతలేనని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. వనదేవతలను దర్శించుకున్న అనంతరం ఆమె గద్దెల ప్రాంగణంలో మాట్లాడారు. ఎక్కడా లేని ప్రళయాలు మేడారంలో వనదేవతలను తాకే వరదలు, తాడ్వాయి అడవుల్లో టోర్నడో వంటి రాక్షస గాలి, మేడారం కేంద్రంగా భూకంపం వంటి ప్రమాదకర ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అయినా ప్రజలు, భక్తులకు ఎలాంటి హాని కలుగలేదంటే అది వనదేవతల అనుగ్రహమే అని అన్నారు.

# రాయల్టీ ఫీజు రగడ

- స్టోన్ క్రషర్స్ యజమానుల సమ్మె బాట
- ఉపాధి కోల్పోనున్న కార్మికులు
- సరైన మైనింగ్ పాలసీ తయారు చేయాలని యజమానుల డిమాండ్



జిల్లాలోని ఓ క్రషర్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

హనుమకొండ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మైనింగ్ పాలసీపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేస్తుండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టోన్ క్రషర్స్ యజమానులు ఈ నెల 12వ తేదీ నుంచి సమ్మె బాట పట్టారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్మిషన్ ఉన్నప్పటికీ తనిఖీలు, నోటీసులు ఇస్తుండటంతో విసిగిపోయిన క్రషర్ యజమానులు.. సమ్మెకు దిగారు. సమ్మెబాటతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రషర్‌లలో పనిచేసే వందలాది మంది కూలీలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. 25 ఏళ్ల నుంచి క్రషర్‌లను లీజుకు తీసుకుని నడుపుకుంటున్న తమపై అక్రమంగా జరిమానాలు విధిస్తున్నారని యజమా నులు సమ్మెబాట పట్టారు. ప్రతీ యేటా రాయల్టీ ఫీజు హెక్టార్‌కు రూ.లక్ష ప్రభు త్వానికి కడుతున్నామని, అలాగే 80శాతం కంకరను ప్రభుత్వ పనులకే సరఫరా చేస్తున్నామని, 80శాతానికి కాంట్రాక్టర్ బిల్లు నుంచి రాయల్టీ చార్జీలు కట్‌చేసి మైనింగ్ జమ చేస్తున్నామని క్రషర్స్ యాజమానులు అంటున్నారు.

### సమ్మెకు దారితీసిన రాయల్టీ ఫీజు

రాయల్టీ (సీనరేజీ)ఫీజు కాంట్రాక్టర్ దగ్గర లేదా క్రషర్ యజమానుల దగ్గర ఎవరో ఒకరి దగ్గర మాత్రమే ప్రభుత్వం వసూలు చేయాలి. ప్రభుత్వ పనులకు సంబంధించిన రాయల్టీ చార్జీలు కూడా మైనింగ్ శాఖకు క్రషర్ యజమానులు చెల్లించాలి. మైనింగ్ శాఖకు ప్రభుత్వ పనులకు సంబంధించిన రాయల్టీ ఫీజు క్రషర్ యజమానులు కట్టడం భారంగా ఉందని క్రషర్ యజమానులు సమ్మెకు దిగారు. అలాగే 25 ఏళ్లుగా ఉన్న లీజులను ఇప్పుడు ఈటీఎస్ విధానం ద్వారా సర్వే చేసి ఇప్పుడున్న రేటు ప్రకారం ఇష్టారాజ్యంగా జరిమానా వేసినట్లయితే గతంలో మైనింగ్ డిపార్ట్‌మెంట్ ఏం చేసిందనేది క్రషర్ యజమానులు అంటున్నారు. ఆన్‌లైన్ సర్వే చేసి కోట్లరూపాయలు జరిమానా వేస్తున్నారని, ప్రభుత్వం సరైన మైనింగ్ పాలసీ తయారుచేస్తే ప్రభుత్వం ఎలా చెబితే అలా నడుచుకుంటామని క్రషర్ యజమానులు అంటున్నారు. డీజీపీఎస్ ఈటీఎస్ సర్వే మైనింగ్ విధానం, సీనరేజీ ఫీజు, పర్మిట్ ఫీజు,

### సమ్మెబాట పట్టొద్దు

**మైనింగ్ జిల్లా ఇన్‌చార్జ్ ఏడీ రవిశంకర్**

క్రషర్స్ యజమానులు సమ్మె బాట పట్టొద్దు. యజమానుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి మైనింగ్ శాఖ తరఫున ప్రభుత్వాన్ని కోరుతాం. సమ్మె చేస్తే వందలాది మంది నిరుపేద కార్మికులు రోడ్డున పడతారు. ప్రభుత్వం తప్పకుండా క్రషర్ యజమానుల సమస్యలు పరిష్కరిస్తుంది.

# బంజారాల మహారాజు.. సేవాలాల్

- లంబాడాల స్థితి గతులను మార్చిన సంస్కర్త
- దేవుడిగా కొలుస్తూ ఏటా ఉత్సవాల నిర్వహణ
- నేటి నుంచి జయంత్యుత్సవాలు.. బోగ్‌భండారోతో షురూ
- ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధుల పెంపు
- ఆప్షన్ హాలిడే ఉన్నా అధికారుల్లో కోడ్ భయం

నెహ్రూ సెంటర్ (మహబూబాబాద్ జిల్లా) ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సంచార జాతులుగా ఉన్న వనవాసీలను స్థిర నివాసులుగా మార్చి విద్య, వైద్య, వ్యవసాయం, సంస్కృతి, సంప్రదాయం, పశుపోషణ లాంటి అంశాలపై అవగాహన కల్పించి ధర్మం వైపు నడిపించిన మహనీయుడిగా బంజారాల మనుసుల్లో మహారాజుగా నిలిచారు సేవాలాల్. గిరిపుత్రుల దిశ, దశను చూపి బంజారాల విశిష్టతలను తెలియజేసేలా.. జాతి ఔన్నత్యాన్ని ప్రపంచాన్ని చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆయన ఇతర కులాలలకు కూడా ఆదర్శంగా నిలిచారు. అందుకే ఆయన్ను బంజారాలు తమ ఆరాధ్య దైవంగా భావించి ఆయన జయంతిని పండుగలా జరుపుకొని కొలుస్తారు. 1739 ఫిబ్రవరి 15న ఏపీలోని అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో భీమానాయక్-ధర్మిణి బాయ్ దంపతులకు జన్మించారు సేవాలాల్ మహారాజ్ జయంతిని శుక్రవారం బంజారాలు జరుపుకోనుండగా.. నేటి బోగ్‌భండారోతో అధికారిక జయంత్యుత్సవాలు ప్రారంభం కానున్నాయి.

### నేడు బోగ్ భండారో కార్యక్రమాలు

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహిసూ.. నిధులు మంజూరు చేస్తూ వచ్చేది. కాంగ్రెస్ సర్కారు కూడా అదే ఆనవాయితీని కొనసాగిస్తోంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల, గ్రామ, తండాల్లో సేవాలాల్ 286వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బోగ్ భండారో కార్యక్రమాలు నిర్వహించి.. నైవేద్యం, ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ.. భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే జిల్లాలో కుల, ప్రజా సంఘాలు సేవాలాల్ జయంత్యుత్సవాల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారు. అయితే ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఈ జయంత్యుత్సవానికి ప్రభుత్వం రెండేళ్లుగా అప్షన్ హాలీ డే ప్రకటించింది.



ఈసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో అధికారులు ఉత్సవాల్లో పాల్గొనక పోవచ్చన్న చర్చ జరుగుతోంది.

### ఉత్సవ నిర్వహణకు పెరిగిన నిధులు

సేవాలాల్ మహారాజ్ జయంతిని 11 ఏళ్లుగా ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ.. ఖర్చులకు నిధులను ఇస్తున్నాయి. గతేడాది డోర్నకల్ నియోజకవర్గానికి రూ.4.30లక్షలు, మహబూబాబాద్ నియోజకవర్గానికి రూ.4.10లక్షలు మంజూరు అయ్యాయి. ఈ ఏడాది ఆ నిధులను పెంచుతూ డోర్నకల్ నియోజకవర్గానికి రూ.8.60లక్షలు, మహబూబాబాద్ నియోజకవర్గానికి రూ.8.20వెరసి జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు రూ.16.80లక్షలు మంజూరు చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది రెట్టింపు నిధులు మంజూరు కావడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ధర్మం వైపు నడిపిన మహనీయుడు

**హట్యానాయక్, సామాజిక కార్యకర్త, మహబూబాబాద్**



సంచార జాతులుగా ఉన్న లంబాడాలను శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ నీతిని జాయితీతో ఉండాలని ప్రభోదించి, ధర్మం వైపు నడిపించారు. ఆయన చూపిన మార్గంతో లంబాడ గిరిజనులు స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుని స్వయం పోషక తండాలుగా చేసుకోగలిగాం. నేడు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు రాజకీయల్లో రాణిస్తున్నాం.

### సెలవు దినంగా ప్రకటించాలి

**బాలాజీనాయక్, టీఎల్‌హెచ్‌పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు**



సేవాలాల్ మహరాజ్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి. గిరిజనుల కోరిక మేరకు ప్రస్తుత ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ప్రకటించడం హర్షణీయం. గాంధీ, అంబేద్కర్ జయంతుల రోజున సెలవు ఉన్నట్టే లంబాడీలను చైతన్య పరిచిన సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున శాశ్వత సెలవు దినంగా ప్రకటించాలి.

### సేవాలాల్ జయంతికి నిధులు మంజూరు

**దేశీరాంనాయక్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, మానుకోట**



గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గతేడాది కంటే ఈ ఏడాది రెట్టింపు నిధులు మంజూరయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలకు రూ. 16.8 లక్షలు ఇచ్చారు. డీఆర్‌డీఏ నుంచి ఒకరు, పశు సంవర్ధకశాఖ నుంచి ఒకరు ఈ వేడుకలను పర్యవేక్షిస్తారు. ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేలు కమిటీ చైర్మన్లుగా ఉండి, వారు సూచన మేరకు ఉత్సవాలు జరుగుతాయి.

### హింస నుంచి అహింస వైపు ఇలా..

బంజారాలు వివిధ రాజ్యాలకు యుద్ధ సామగ్రిని చేరవేస్తూ.. సంచార జీవులుగా జీవనం సాగిస్తుండేవారు. ఆ క్రమంలో బ్రిటీష్ పాలకుల మతప్రచారం వల్ల బంజార సమాజం తీవ్ర ఇబ్బందులతో ప్రమాదంలో పడింది. బంజారా జాతి చెల్లాచెదురై కొండాకోనల్లో ఆత్మరక్షణ కోసం తలదాచుకుంది. ఈ క్రమంలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించటానికి సేవాలాల్ మహారాజ్ జగదాంబమాత అనుగ్రహంతో దైవ స్వరూపుడిగా అవతరించాడని వారి నమ్మకం. బంజారాలు సంచారం చేయకూడదు, స్థిర నివాసాలు ఏర్పడుచుకొని.. అక్కడే వ్యవసాయం చేయాలని పశు, ప్రకృతిపై ఆరాధన చేయాలని, ఆచార సంప్రదాయాలను గౌరవించాలని, మద్యపానం, దూమపానం వలన కలిగే నష్టాలపై చైతన్యం కలిగించి, దారి దోపిడీలను, హింసా అలవాట్లు వదిలి అహింస వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడుతూ ఏటా ఫిబ్రవరి 15న ఆయన్ను స్మరించుకుంటారు.

# ప్రేమ ఎంత మధురం

**నేడు ప్రేమికుల దినోత్సవం**

- నాడు కాగితాలపై లేఖలు.. నేడు సెల్‌ఫోన్లలో పలకరింపులు
- లవ్ జర్నీలో మారుతున్న ట్రెండ్
- సాంకేతికతో పాటే పెరుగుతున్న అనర్థాలు

హనుమకొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రెండక్షరాల పదం ప్రేమ.. రెండు హృదయాల స్పందన ప్రేమ.. చెదిరిపోని మధుర జ్ఞాపకం ప్రేమ.. నీకు నేనున్నానని తోడుగా నిలిచేది ప్రేమ.. కష్టసుఖాల్లో వెన్నంటి ఉండేది ప్రేమ. అలాంటి స్వచ్ఛమైన, మధురమైన ప్రేమకు గుర్తుగా జరుపుకునేదే వాలెంటైన్స్ డే. సాధారణ రోజుల్లో ప్రేమికులు ఎన్ని బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నా.. ఎన్ని ప్రేమ సందేశాలను పంపుకున్నా ప్రేమికుల రోజున ఇచ్చే కానుక, చెప్పుకొనే ఊసులకుండే ప్రత్యేకతే వేరు. వినూత్నమైన రీతిలో ప్రేమను వ్యక్తీకరించడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే పూర్వకాలంలో ప్రేమికులు తమ ప్రేమ సందేశాలను పావురాల ద్వారా పంపేవారట. ఆ తర్వాత లేఖల ద్వారా తమలో ఉన్న ప్రేమను వ్యక్తీకరించే వారు.. కానీ ఇప్పుడు ఆ లవ్‌జర్నీ ట్రెండ్ మారుతోంది. సెల్‌ఫోన్లు వచ్చాక ఆ లేఖలు మాయమయ్యాయి. మెస్సేజ్‌ల రూపంలోనే భావాలు వ్యక్తీకరిస్తున్నారు. వాట్సాప్‌లో చాటింగ్ రూపంలోనో లేదా, సందేశాల ద్వారానో, గుండె లోతుల్లోని ప్రేమను గంటల తరబడి పంచుకుంటున్నారు. పరస్పరం ఇచ్చే గిఫ్టులకు కూడా మొబైల్‌లే వేదికలవుతున్నాయి. రెండు, మూడు రోజులుగా వరంగల్ నగరంలో సోషల్ మీడియా వేదికగా వాలంటైన్స్ వీక్‌కు సంబంధించిన పోస్టులు, రీల్స్ వైరల్ అవుతున్నాయి. చాలామంది హార్ట్ సింబల్‌తో ఉండే వివిధ గిఫ్టులను తమ ప్రియమైన వారి కోసం కొనుగోలు చేస్తుండగా.. మరికొందరు తమ ప్రేమనంతా కరిగించి పోతపోసినట్టుగా స్వయంగా బహుమతులు తయారు చేసి ఇస్తుంటారు. ఇలా నగరంలోని పలు గిఫ్టుషాపులు సందడిగా మారాయి. అలాగే వాలెంటైన్స్ డేను ప్రేమ వివాహాలు చేసుకున్న వారు ప్రత్యేకంగా జరుపుకొనేందుకు సిద్ధమవుతున్నారు. ప్రేమ పెళ్లి చేసుకుని భార్యాభర్తలుగా ఎంతో అన్యోన్యంగా ఉండే జంటలు ఈ తరం ప్రేమికులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

### ప్రేమికుల రోజు ఎలా వచ్చిందంటే..

క్రీస్తు పూర్వం 270లో రోమ్ దేశంలో వాలంటైన్ అనే ప్రవక్త యువతకు ప్రేమ సందేశాలు ఇవ్వడం, ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం చేసేవాడు. ఆ సమయంలో రోమ్‌ను పాలిస్తున్న చక్రవర్తి క్లాడియస్ కుమార్తె వాలంటైన్ అభిమానిగా మారడంతో భయపడిన చక్రవర్తి.. యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడన్న నెపంతో వాలెంటైన్‌కు మరణశిక్ష విధించి ఫిబ్రవరి 14న ఉరి తీయించాడు. ఈ ఘటన జరిగిన రెండు దశాబ్దాల తర్వాత అప్పటి పోప్ గెలాసియస్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల రోజుగా ప్రకటించారు. అప్పటి నుంచి ఖండాంతరాలను దాటుకుని ప్రపంచవ్యాప్తంగా ప్రేమికులు లవర్స్ డే జరుపుకొంటున్నారు.

### భయం మధ్య పలకరింపులు

సాధారణంగా ప్రేమికులు తరుచూ పార్కులు, కాఫీ షాపులు, గుడి ప్రాంగణాల్లో కలుసుకుంటూ ఉంటారు. అలా నగరంలోని పలు పార్కులు, స్థలాల్లో కబుర్లు చెప్పుకొంటూ జంటలు కనిపిస్తుంటాయి. అయితే ప్రేమికుల రోజున మాత్రం వారు భయం మధ్య పలకరించుకునే పరిస్థితి వస్తోంది. ప్రేమికుల దినం పాటించడం మన దేశ ఆచారం కాదనే కొన్ని సంఘాల వారు లవర్స్‌డే రోజు ఎక్కడైనా ప్రేమజంటలు కనిపిస్తే అక్కడిక్కడే పెళ్లి చేస్తుంటారు. వరంగల్ నగరంలో గతంలో ఇలా ఒత్తిడి చేసి మరీ పెళ్లిళ్లు చేసిన ఉదంతాలున్నాయి. దీంతో ప్రేమ జంటలు వీలైనంత మేరకు వారికంట పడకుండా జాగ్రత్త పడుతుంటారు. నగరంలోని హనుమకొండ పబ్లిక్‌గార్డెన్, వరంగల్‌లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ తదితర లవర్స్ పార్క్‌లో గతంలో ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి.

### మైనర్లూ జాగ్రత్త

ప్రస్తుతం సాంకేతికత ప్రభావం ఎంతగా పెరిగిందో.. దాని వల్ల జరుగుతున్న దుష్ప్రభావాలు కూడా అంతే పెరిగాయి. సామాజిక మాధ్యమాల ప్రభావంతో మైనారిటీ కూడా తీరకముందే అబ్బాయిలు, అమ్మాయిలు.. తెలిసీ తెలియని వయసులో ఆకర్షణకు గురవుతున్నారు. ప్రేమ మోజులో కష్టాలు కొనితెచ్చుకుంటున్నారు. ఇటీవలి కాలంలో నమోదవుతున్న పోక్సో కేసుల్లో చాలావరకు ఇలాంటివే ఉంటుండటం గమనార్హం. చాలాసందర్భాల్లో 16 నుంచి 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలు మోసపోతున్నారు. ప్రేమ, జీవితంపై సరైన అవగాహన లేని సమయంలో కొందరు ప్రేమలో పడుతుండగా.. కొందరు యువకులు అమ్మాయిలతో పరిచాయాన్ని పెంచుకుని మాయమాటలతో యువతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. స్మార్ట్‌గా వల విసిరి చాటింగ్‌లతో ముగ్గులోకి దింపి అవసరం తీరాక మొహం చాటేస్తున్నారు. ఈ స్నేహం, ప్రేమ ముసుగులో జరుగుతున్న దారుణాన్ని తెలుసుకోలేక అమాయకులైన అమ్మాయిలు నిండా మునుగుతూ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను మనోవేదనకు గురిచేస్తున్నారు. చివరకు పోలీసుస్టేషన్, కోర్టు మెట్లెక్కి బోరున విలపిస్తూ జరిగిన మోసాన్ని తలుచుకుంటూ బాధపడుతున్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఇలాంటి పలు సంఘటనలు జరిగాయి. అయితే ప్రేమ అనేది ఎంతో పవిత్రమైనదని, దాన్ని అర్థం చేసుకోగలిగే వయసులో ప్రేమలో పడితే ఆ కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని నిపుణులు చెబుతున్నారు. అందుకే జీవితంపై ఓ అవగాహనతో ఉండాలని పేర్కొంటున్నారు.




### బాధితులకు భరోసా

అమాయకత్వం వల్ల ప్రేమపేరుతో మోసపోయినా, తద్వారా లైంగిక వేధింపులకు గురైన బాధిత యువతలకు భరోసా కేంద్రం ఆసరానిస్తున్నది. వరంగల్ పాత సెంట్రల్ జైలుకు ఎదురుగా గల ఈ కేంద్రం పోక్సో చట్టం కింద నమోదైన కేసులకు సంబంధించిన బాధిత యువతులను ఆదుకుంటోంది. ప్రేమపేరుతో లైంగిక దాడికి గురై మోసపోయిన యువతలకు సంబంధించి వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు తదుపరి విచారణ వరకు వీరికి అండగా ఉంటోంది. ఈ భరోసా కేంద్రం బాధిత మహిళలకు మొదట మానసికంగా ధైర్యాన్ని ఇస్తుంది. ఆ తర్వాత శారీరంగా వారికి తగిన వైద్యం చేయించేందుకు, ఆర్థికం ఇబ్బందులను తట్టుకునేలా చూడడానికి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని విడతల వారిగా అందిస్తుంది. భరోసా కేంద్రంలో ఒక మహిళా సీఐ ఇన్‌చార్జ్‌గా ఉండగా న్యాయవాది, డాక్టర్, ఏఎన్ఎం, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, తదితరులు ఇందులో సభ్యులుగా ఉంటారు.

## ఓఎస్‌డీ పదవి నుంచి మల్లారెడ్డిని తొలగించాలి

కేయూ క్యాంపస్ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేయూ ఓఎస్‌డీగా నియమితులైన ప్రొఫెసర్ పి.మల్లారెడ్డిని వెంటనే తొలగించాలని కేయూ విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వర్సిటీలో సమావేశంలో జరిగిన సమావేశంలో స్కాలర్ కలకోట సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తనను ప్రశ్నించారనే నెపంతో పేద విద్యార్థులకు పీహెచ్‌డీ అడ్మిషన్లు రాకుండా అడ్డుకుని, అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. వర్సిటీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులపై ఫీజుల భారం మోపారని ఆరోపించారు. మల్లారెడ్డిపై రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. మల్లారెడ్డిని తొలగించకపోతే దశల వారిగా ఉద్యమాల ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మట్టెడ కుమార్, ఎంఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి వడ్డెపల్లి మధు, లంక రాజగోపాల్, ఎస్ఎస్‌యూ హనుమకొండ అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ స్వేరో, మంద శ్యామ్, కంతరపల్లి కదినడ్, ఎంఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనాథ్, అడ్లూరి గణేశ్, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని శంభు లింగేశ్వరాలయం

● నిధులు కేటాయించని ప్రభుత్వాలు ● మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు ● పట్టించుకోని పాలకులు, అధికారులు



ఖిలావరంగల్ మధ్యకోటలోని శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవాలయం



ఆలయ ఆవరణలో విగ్రహాల మధ్యలో పేరుకుపోయిన చెత్త



దేవాలయం పరిధిలో గతంలో శంఖుస్థాపన చేసిన శిలాఫలకం



దేవాలయం పరిధితో పాటు సమీపంలో గల రోడ్డు కంకరతేలిన దృశ్యం

ఖిలావరంగల్, ఫిబ్రవరి 13:(ఆంధ్రజ్యోతి) : ఓరుగల్లు కోటలో ఆధ్యాత్మికతను పంచుతున్న వందల ఏళ్ల చరిత్ర గల ఆలయం అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. స్వరాష్ట్రం వస్తే దేవాలయాలు బాగుపడుతాయనే మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. కాకతీయుల నాటి ఆలయం ప్రబావం కోల్పోతున్న తరుణంలో భక్తుల సహకారం, ఎదో కొద్దిపాటి నిధులతో పర్వదినాల్లో మాత్రమే పట్టించుకుంటున్నారనే అపవాదు ఉంది. కాకతీయుల కాలంనాటి శ్రీ స్వయంభూశంభు లింగేశ్వరస్వామి దేవాలయం దశాబ్దాల కాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. పేరుకు మ్రాతమే చారిత్రక ప్రసిద్ధి చెందిన దేవాలయంగా పేరుంది. అభివృద్ధి శూన్యం. కాంగ్రెస్, తెలుగుదేశం, బీఆర్ఎస్, మళ్ళీ ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చినా దేవాలయం అభివృద్ధి మాత్రం ఎక్కడ గొంగలి వేసిన అక్కడే చందంగా ఉంది. ప్రతిసంవత్సరం మహాశివరాత్రి పర్వదినం నాడే ఖిలావరంగల్ మధ్యకోటలోని శ్రీ స్వయంభూ దేవాలయంలో రెండు రోజుల పాటు హడావిడి చేస్తారు. ఆ తర్వాత దేవాలయాన్ని పట్టించుకునే నాథుడు ఉండడు. క్రీ.శ 11వ, శాతాబ్ధకాలంలో గణపతిదేవుడు స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించారని చరిత్రలో ఉంది. కాగా నాటి కాలంలో కాకతీయ రాజులు శివభక్తులు వారు ప్రతి రోజు పూజలు, అర్చనలు, అరాధన తదితర పూజలతో దక్షిణభారతదేశంలోనే కాకతీయుల రాజ్యం దశదిశలా పేరుప్రఖ్యాతలు పొందారు. రాజ్యాలు పోయాక ప్రభుత్వాలు వచ్చాయి. ఆలయానికి వివిధ పార్టీల మంత్రు లు, ఎమ్మెల్యేలు వచ్చి అభివృద్ధి కోసం 30లక్షలు, 50 లక్షలకు సంబంధి ంచిన అభివృద్ధి పనులను చేపట్టేందుకు శంఖుస్థాపనలు చేసున్నారే తప్పా పనులు జరగడం లేదు. మాజీమంత్రి బస్వరాజు సారయ్య, ప్రస్తుత మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లు శంఖుస్థాపన చేసిన శిలాఫలకాలు గోడకు కనిపిస్తున్నాయి. కానీ దేవాలయం అభివృద్ధి మాత్రం జరగడంలేదు. దేవాలయానికి గతంలో ఆర్చీ, దేవాలయం చుట్టూ ప్రహరి , కళ్యాణమండపం, కమ్యూనిటీహాల్, తదితర ప్రణాళికలు (డీపీఆర్) చేపడుతున్నారు. దేవాలయం ముందు ఆర్చీ నిర్మాణానికి గతంలో నిధులు విడుదలయ్యాయి. కాని సంభందిత దేవాదాయ శాఖాధికా రులు, కమిటీ సభ్యులు, నాయకులు పట్టించుకోకపోవడం వల్ల విడుదలైన నిధులు కాస్త వెనక్కి పోయినట్లు తెలిసింది. పురాతన కాలంనాటి దేవాలయానికి ముందు ఆర్చీ కూడా లేకపోవడం బాధాకరం. ఇప్పుడున్న ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలోనైనా కొద్దో గొప్పో అభివృద్ధి జరుగకపోతుందా అని భక్తులు ఎదురుచూస్తున్నారు.

### ఈవో రారు.. కమిటీ లేదు..

మధ్యకోటలోని స్వయంభూదేవాలయానికి ఈవో రారు. అర్చన, పూజ టికెట్లు చింపరు, దేవాలయ కమిటీ లేదు. అంతా పూజారిదే రాజ్యం. దీంతో వివిధ ప్రాంతాల నుంచి దైవదర్శనం కోసం వచ్చిన భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. మహాశివరాత్రి పర్వదినం వారం రోజులు ఉన్నా కూడా ఇప్పటివరకు తాగు నీరు, బారీకేడ్లు, తదితర పనులను సైతం ప్రారంభించకపోవడం విచారకరం. పనులను త్వరగా చేపట్టి మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించాల్సి ఉండగా రెండు రోజులు ముందు ఏదో కొద్దిపాటి పనులు చేసి మమ అనిపించడం ప్రతీసారి అధికారులకు అలవాటుగా మారింది.

### దేవాలయం చుట్టూ చెత్త ముళ్ళపొదలు

ఆలయ పరిసరాల చుట్టూ ముళ్ళపొదలు, చెత్తా చెదారంతో పాటు శాబాదురాళ్ళు పగిలి, దేవాలయం పరిసరాలలో దుమ్ముదూళితో నిండి ఉంది. గడ్డి పెరిగి భక్తులు దేవా లయం చుట్టూ ప్రదక్షణలు చేయకుండా ఇబ్బందిగా (తిరగకుండా) ఉంది.దేవాలయంలో వాడిన నీరు బయటికి వెళ్ళకుండా సమీపంలో ఉన్న గుంతలో నిలువ ఉండడంతో దుర్గంధం వ్యాపిస్తుంది. ఆలయానికి ప్రహరీ లేకపొవడంతో పరిసరాలు చెత్తాచెదా రంతో నిండిపోతోంది. గతంలో కుడా ఆధ్వర్యంలో దేవాలయం అభివృద్ధి కొసం పిల్లల పార్కు నుంచి కొంత నిధులను ఇస్తామని హామీ ఇచ్చారు. కాని ప్రస్తుతం కుడా నుంచి ఎలాంటి సహాయం అందడంలేదని సమాచారం. ఇప్పటికైనా పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

### వసతులు కల్పించాలి



కాకతీయుల కాలంనాటి ఖిలావరంగల్ మధ్యకో టలోని శ్రీస్వయం భూ-శంభులిం గేశ్వర స్వామి దేవాలయానికి మహాశివరాత్రి పర్వదినం రోజున వచ్చే భక్తులకు చలువపందిళ్ళు తాగునీ రు, భారికె డ్లు, తదితర వసతి ఏర్పాట్లను సమకూర్చాలి. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంవత్స రాలుగా కోటలోని దేవాల యాన్ని అభివృద్ధి పర్చడంలో నిర్లక్ష్యం వహిస్తుంది.

**- కందిమళ్ల మహేష్, ఖిలావరంగల్, తూర్పుకోట**

## యాసంగి ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్ సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): యాసంగి సీజన్ ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పౌరసరఫరాల శాఖ, వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2024-25 రబీ సీజన్‌లో 2 లక్షల 10వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా ఉందని, ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2023-24 ఖరీఫ్ సీఎంఆర్ 100శాతం వచ్చే విధంగా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు గోదాంలో ధాన్యం నిల్వలను పరిశీలిస్తూ రైస్ మిల్లర్ల నుంచి బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ నుంచి సరఫరా అవుతున్న బియ్యం దుర్వినియోగం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో అవసరమయ్యే ఎరువులు, క్రిమిసంహారకాలు అందుబాటులో ఉంచుకో వాలని, ఎమ్మార్పీ ధరలకే దుకాణాదారులు ఎరువులను విక్రయించాల న్నారు. విక్రయించిన ఎరువులకు బిల్లు తప్పనిసరిగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ఇందిరా మహిళా క్యాంటీన్ ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, వ్యవసాయాధికారి అనురాధ, మార్కెటింగ్ అధికారి సురేఖ, కో ఆపరేటివ్ అధికారి నీరజ పాల్గొన్నారు.

### పాఠశాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో పీఎంశ్రీ, సర్వశిక్ష అభియాన్ పథకాల కింద చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పీఎంశ్రీ పథకం కింద పాఠశాలల అభివృద్ధి నిమిత్తం రూ.కోటి 38 లక్షల వ్యయంతో మంజూరైన 14 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, సర్వ శిక్ష అభియాన్ పథకం కింద రూ.45 లక్షల 40 వేల వ్యయంతో 12 ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ లాబరేటరీల ఏర్పాటు కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డీఆర్‌వో విజయ లక్ష్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## చర్చిని పరిశీలించిన తహసీల్దార్



బాలాజీనగర్ చర్చి పరిశీలనకు వెళుతున్న వరంగల్ తహసీల్దార్ ఎక్బాల్

వరంగల్ సిటీ, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): 14వ డివిజన్ ఏనుమాముల బాలా జీనగర్‌లో పదేళ్లుగా పెంత కోస్టల్ చర్చిలో ఆరాధనలు జరుగుతున్నాయి. కాగా, ఆరా ధనలతో హోరెత్తిస్తు న్నారని చర్చి పక్కన్న ఉన్న కాలనీల వారు వారించారు. దీంతో చర్చి ఫాస్టర్, సంఘ పెద్దలు స్థానిక ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే నాగరాజు వరంగల్ తహసీల్దార్ ఎక్బాల్ ఫోన్ చేసి చర్చి వద్దకు వెళ్లి పరిస్థితులను తెలుసుకుని ఇరువర్గాలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో గురువారం తహసీల్దార్ ఎక్బాల్ స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, ఏనుమాముల సీఐ రాఘవేందర్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంతియాజ్, అడుప మహేష్ కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## ప్రైవేటు స్కూళ్లలో డీఈవో ఆకస్మిక తనిఖీలు



రంగశాయిపేటలోని రెనాల్డ్స్ స్కూల్లో వివరాలను సేకరిస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్

వరంగల్ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలోని ప్రైవేటు స్కూళ్లలో జరుగుతున్న అవక తవకలపై ఫిర్యాదుల అందుతుండటంతో డీఈవో ఎం.జ్ఞానేశ్వర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గు రువారం రంగశాయిపేటలోని రేనాల్డ్స్‌తో పాటు కొత్తవాడలోని శ్రీచైతన్య స్కూళ్లలో తనిఖీలు నిర్వహించారు. కాగా, ఈ పాఠశాలల్లో అడ్మిషన్ రిజిస్టర్ నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నట్లు గుర్తించామని డీఈవో జ్ఞానేశ్వర్ వెల్లడించారు. విద్యార్థులు లేకుండా ఉన్నట్లు, సృష్టించి కొంత మంది విద్యార్థులకు ఎలాంటి వివరాలు లేకుండానే టీసీలు ఇచ్చినట్లు గుర్తిం చినట్లు డీఈవో స్పష్టం చేశారు. ఈ విషయాలన్నింటినీ జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో సమర్పించనన్నట్లు ఆయ న పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడే ప్రైవేట్ స్కూళ్లపై వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. పాఠశాల విద్యాశాఖ నిబంధనల మేరకే పాఠశాలలు నిర్వహిం చాలని ఇష్టం వచ్చినట్లు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## హ్యూమన్‌రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా మోహన్‌రావు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 13:(ఆంధ్రజ్యోతి) : హ్యూమన్‌రైట్స్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా దూదాటి మోహన్‌రావును నియమించినట్లు హ్యూమన్ రైట్స్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్‌కే జైన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మహ్మద్ సాహిరాబాను ఉత్తర్వులను జారీ చేశారు. వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన మోహన్‌రావు కొన్నేళ్లుగా హ్యూమన్‌రైట్స్ సంస్థలో వివిధ పదవులను చేపట్టారన్నారు. అలాగే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున ఆయనను వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమించా మన్నారు. ఈయన పదవీకాలం 2025 నుంచి 2028 వరకు కొన సాగుతారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన సంస్థ పెద్దలకు మోహన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌లో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం




సమావేశంలో ప్రసంగిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 13:(ఆంధ్రజ్యోతి)ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి విమర్శి ంచారు. శివనగ ర్‌లోని తమ్మె రభవన్‌లో ఏఐటీయుసీ వరంగల్ జిల్లా సమితి సమావేశాన్ని గురువారం కందిక చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే కార్మిక వర్గానికి బడ్జెట్‌లో చాలా తక్కువ స్థాయిలో కేటాయింపులు జరిగాయన్నారు. కార్మిక సంక్షేమం కోసం వివిధ స్కీముల ద్వారా రూ.56 వేల కోట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో కేవలం 20436 కోట్లను మాత్రమే ప్రకటించిందన్నారు. అలాగే వివిధ స్కీముల ద్వారా రూ.49 వేల కోట్లు మాత్రమే కేటాయిందన్నారు. తద్వారా రూ.7వేల కోట్లు తగ్గాయన్నారు. కేటాయింపులు చేసినప్పటికీ విడుదల చేయటంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తోందన్నారు. బడ్జెట్ సమావేశాలకు ముందు కార్మికసంఘం నాయకులతో ఆర్థికశాఖ మంత్రి ప్రీబడ్జెట్ మీటింగ్‌లో కార్మిక సంఘాలు, ఎల్‌ఐసీలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నిలుపుదల చేయాలన్నారు. నాలుగు లేబర్‌కో డ్‌లను రద్దు చేయాలని, పెట్టుబడి దారులపై పన్నులు రాయితీలను తగ్గించి, పేద కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్‌ను రూపొందిం చాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషుమియా, పనాస ప్రసాద్, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు లక్ష్మణ్, దామెర కృష్ణ, ఎం గొవర్ధన్, గుండె బద్రీ, యాకూబ్, బొట్ల శ్రీనివాస్, రవి, సురజ్ రాజ్, ముకుందం, శంకర్, అక్బర్, కుమార్, విక్టోరియా, సుమలత పాల్గొన్నారు.

## ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దు

గిర్మాజీపేట, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): తనపై, పార్టీ నాయకుడు సింగతి సాంబయ్యలపై ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం తగదని ఎంసీపీఐ పొలిట్ బ్యూరో సభ్యుడు మోర్తాల చందర్‌రావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఓంకార్ ఆశయాలను ముందుకు తీసుకుపోయేలా పనిచేయాలని చందర్‌రావు సూచించారు.

## డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే గురువారం మడికొండలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరుచుగా బల్దియా ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడంతో సంబంధిత అధికారులతో పాటు స్థానిక ప్రజలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరం నుంచి తెచ్చిన చెత్తను ఒకేచోట డంప్ చేయడంతో స్థానిక ప్రజలకు కొంత ఇబ్బందిగా ఉందని, త్వరలో ఇక్కడి ప్రజలకు సమస్య లేకుండా చేస్తామన్నారు. ప్రస్తుతానికి చెత్తను నుంచి మంట, పొగ రాకుండా ఉండేందుకు ట్యాంకర్లతో నీటిని చల్లించడం జరుగుతుందని అన్నారు. కమిషనర్ వెంట బల్దియా అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

# రాజకీయ విలువలు కోల్పోయిన పాలక పార్టీలు

### ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దారపు రమేష్

కరీమాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టి తప్పదోవ పట్టించి స్వార్ధపూరిత విధానాలతో అధికారమే పరమావధిగా రాజకీయ విలువలను కోల్పోయాయని, ఈ క్రమంలో త్యాగాల పునాదులపై కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించేందుకు ఎర్రజెండా కార్యకర్తలు కృషి చేయాలని(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎస్ఆర్ఆర్‌తోటలో ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎగ్గెని మల్లికార్జున్ అధ్యక్షతన స్థానిక పరపతి సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. దేశంలో లక్షల, కోట్లు పెరుగుతుండగా శ్రమజీవల నిత్యవసరాలు మాత్రం తీరడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా సగటు మనిషికి ఎలాంటి ప్రయోజనం చేకూరడంలేదని బడాబాబులకు మాత్రం సబ్సిడీలు రాయితీలు, మాఫీలు చేస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టులు ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాయని అన్నారు. వరంగల్ నగర సమస్యలపై పార్టీ కార్యకర్తలు ప్రజలను సమీకరించి ఎక్కడికి అక్కడ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ అమరుడైన తాండ్ర కుమార్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 14 నుంచి 21 భూమి, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ విధానాలు, మన కర్తవ్యం అనే అంశాలపై సదస్సులు సెమినార్లు రౌండ్ సమావేశాలు నిర్వహించాలని కోరారు. అనంతరం తాండ్ర కుమార్ వర్ధంతి ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, ఎస్ఆర్ఆర్‌తోట ఏరియా కార్యదర్శి ఐతం నాగేష్, నాయకులు కొమ్ముని రాజేందర్, శ్రీను, మార్కండేయ, ప్రభాకర్, అప్పన్న, నరసయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు ప్రారంభం



శివకల్యాణం జరిగే ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తున్న పాత కమిటీ సభ్యులు

కాశిబుగ్గ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కాశిబుగ్గలోని శ్రీ కాశీవిశ్వేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి గురువారం ఏర్పాట్లను ప్రారంభించారు. ప్రతీ ఏటా నిర్వహిస్తున్నట్లే ఈ ఏడాది కూడా చేపడుతామని ఆలయ అభివృద్ధి పాత కమిటీ ప్రకటించింది. ఆలయాన్ని దేవాదాయశాఖ నాలుగు నెలల కిందట స్వాధీనం చేసుకోవడంతో గత కమిటీ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 28వరకు పర్యవేక్షించడానికి పాత కమిటీకి హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. కోర్టు ఉత్తర్వులు అందగానే గురువారం పనులను ప్రారంభించారు. శివకల్యాణం జరిగే ప్రాంతాన్ని జేసీబీతో శుభ్రం చేశారు. ముందుగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈనెల 22 నుంచి 26 వరకు శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్, పాత కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె జగదీశ్వర్ తెలిపారు. మండల శ్రీరాములు, కొమురయ్య, వైకుంఠం, రమేష్, ఈశ్వరయ్య, భాస్కర్, రవీంద్రనాథ్ శర్మ, రాజు, ఆంజనేయులు, రమేష్ బాబు, సదానందం పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో వివరాలను తిరిగి నమోదు చేసుకోవచ్చు

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



కాజీపేట సర్కిల్ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొ నని వారు తిరిగి వివరా లను నమోదు చేసుకో వచ్చని బల్దియా కమిష నర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. గు రువారం బల్దియా పరి ధిలోని కాజీపేట సర్కిల్ కార్యాలయంలో కమిష నర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పని చేసే సిబ్బంది పని తీరును పరిశీలి ంచారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో కుల గణన సర్వే జరిగిందని అప్పుడు వివరాలను సమర్పించని వారు ఈ నెల 16 నుంచి ప్రజాపాలన స్వీకరణ కేంద్రాలలో సమర్పించవచ్చని అన్నారు. ఇందుకు కోసం ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఇంకా రేషన్‌కార్డుకు సంబం ధించిన డేటా శుక్రవారం వరకు ఆన్‌లైన్ పూర్తి చేయాలని సూచించారు. ఇందిర మ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలను సందర్శించి పారదర్శకంగా ప్రక్రియను ముందుకు నడిపించాలని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరెడ్డి, రవీందర్, ఐటీ సెక్షన్ ఇంచార్జీ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

● రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిగేలా చూస్తాం.. ● మార్కెటింగ్‌శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్



మిర్చి యార్డును పరిశీలిస్తున్న అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ తదితరులు

వరంగల్ వ్యవసాయం, ఫిబ్రవరి13: (ఆంధ్రజ్యోతి): మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరుగేలా చూస్తామని మార్కెటింగ్‌శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. మార్కెటింగ్‌శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, డీఎంవో సురేఖ, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, మడూరి వేదప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, చింతపల్లి వీరారావు, మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్యాతో కలిసి మిర్చి యార్డులో జరుగుతున్న క్రయ విక్రయాలను పరిశీలించారు. రైతులను మిర్చి దిగుబడి, ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాంబర్ ప్రతినిధులు మిర్చి యార్డులో క్లీనింగ్ సరిగ్గా చేయడం లేదని, మిర్చి యార్డులో చలువ పందిళ్ల వేయడం లేదని, వైఫై సరిగ్గా పనిచేయడంలేదని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని, పీఓఎస్ మిషన్లు కొత్తవి తెప్పించలేదని ఇలా సమస్యలను అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మిర్చి యార్డులో రైతులు ఎండలో లేకుండా చలువ పందిళ్లు వేయిస్తామని, ఇప్పటికే పది పీఓఎస్ మిషన్లు తెప్పించామన్నారు. వైఫై కోసం కొత్త సిమ్‌లను ఇవ్వడం జరిగిందని, త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని మిర్చి సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రేడ్ 2 కార్యదర్శులు రామోజు రాము, అంజిత్‌రావు, రాజేందర్, మురళి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుమాముల మార్కెట్‌పై ఉన్నతాధికారుల ఫోకస్

● పత్తి క్రయ, విక్రయాలు, అధికారులు, సిబ్బందిపై ఆరా..

● రెండు రోజుల్లో మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్‌కు నివేదిక

వరంగల్ వ్యవసాయం, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు వరంగల్(ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్ కమిటీ వ్యవహారాలపై దృష్టి సారించారు. ఇటీవల మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మలపై ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసిన విషయం అందరికీ తెలిసిందే.. కాగా, అసలు మార్కెట్లో కాటన్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఎంతమంది అధికారులు పనిచేశారు..? ఏఏ హోదాలో ఉన్న వారు ఎంతమంది పనిశారు..? యార్డు ఇన్‌చార్జ్‌లు, సూపర్‌వైజర్లు, ఎంతమంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు(డీఈవోలు) పని చేశారు?. డీఈవోలు ఎవరు ఏయే మిల్లుల్లో పని చేశారు..? మిస్‌మ్యాచ్ అయిన టీఆర్‌లకు సంబంధించిన పత్తి ఎంత..? ఎన్ని క్వింటాళ్లు..? ఏఏ మిల్లుల్లో కొనుగోలు చేశారు..? తదితర విషయాలను పూర్తిగా సేకరిస్తున్నట్లు తెలిసింది. రెండు రోజుల్లో మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్‌కు నివేదిక అందజేయనున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే.. నిఘా విభాగం అధికారులు కూడా గురువారం మార్కెట్‌ను సంద ర్శించి వివరాలు సేకరించినట్లు తెలిసింది. మరోపక్క వరంగల్ కలెక్టర్ సత్యశారద సైతం మార్కెట్ అధికారులను తన చాంబర్‌కు పిలిపించుకుని మార్కెట్లో జరు గుతున్న పరిణామాల గురించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. మార్కెట్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని, ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద సమస్యకు దారి తీస్తుందని హితబోధ చేసినట్లు తెలిసింది.



# మేడారంలో మినీ వైభవం

మినీ జాతరకు జనం పోటెత్తుతున్నారు. లక్షలాది భక్తులు మేడారం బాట పడుతున్నారు. బుధవారం మండమెలిగే పండుగతో ఆరంభమైన చిన్నజాతరలో రెండోరోజైన గురువారం వివిధ ప్రాంతాల నుంచి సుమారు 4లక్షల మంది భక్తులు తరలొచ్చారని అధికారులు తెలిపారు. తొలుత జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి.. కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్న అనంతరం సమ్మక్క-సారలమ్మలకు జేజేలు పలుకుతూ డోలు వాయిద్యాల మధ్య గద్దెలకు చేరుకుంటున్నారు. ఎత్తు బంగారం (బెల్లం)తోపాటు పూలు, పండ్లు, పుసుపు, కుంకుమ, చీర, సారె, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. లక్షలాది భక్తజనంతో మేడారం గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. తల్లుల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇక రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

- తాడ్వాయి, ఆంధ్రజ్యోతి



చిన్నజాతరకు పోటెత్తుతున్న భక్తజనం

- రద్దీగా మారిన తల్లుల గద్దెల ప్రాంగణం
- భక్తులకు సౌకర్యాలు కల్పించిన అధికారులు

7

వనదేవతలను దర్శించుకుంటున్న మంత్రి సీతక్క

గద్దెల నుంచి వడ్డెలు వెళుతున్న క్రమంలో సంతు పడుతున్న భక్తులు

గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ

భక్తురాలి పూనకం


## దేవాలయాలను ఆధ్యాత్మిక నిలయాలుగా మారుస్తాం..

- దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- తెలంగాణ అర్చక సమాఖ్య నాయకులతో సమావేశం



మంత్రి సురేఖకు డైరీ బహూకరిస్తున్న అర్చకులు

హనుమకొండ కల్చరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాలను పవిత్ర భావన కలిగేలా ఆధ్యాత్మిక నిలయాలుగా మార్చనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం హనుమకొండలోని ఆమె స్వగృహంలో తెలంగాణ అర్చక సమాఖ్య ముఖ్య నాయకులతో దేవాలయాల స్థితిగతులు, ఇతర అంశాలపై ఆమె సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. భక్తులకు, భగవంతుడికి అనుసంధానంగా ఆలయాలు పని చేయాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ఆలయాలకు సంబంధించి ఉన్న భూములను అన్యాక్రాంతం కాకుండా వాటి పరిరక్షణకు రాష్ట్రస్థాయిలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్యాక్రాంతమైన భూములను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొచ్చి వాటిని కూడా ఆలయాలకు స్థిరమైన ఆదాయ వనరుగా మార్చే ప్రణాళికను పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు. దేవాదాయ శాఖకు ఉపయోగంలో లేని భూములను మొదటి విడతలో సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి సంబంధిత ఆలయానికి స్థిర ఆదాయ వనరుగా మార్చే ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆలయాల్లో భక్తులు కొట్టే కొబ్బరికాయలను కూడా సేకరించి పవిత్రమైన కొబ్బరినూనెను తెలంగాణ సమాజానికి అందించేలా తద్వారా కొంత ఆదాయం ఆలయాలకు వచ్చేలా ప్రణాళికను పరిశీలిస్తున్న మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా చెప్పారు. మూడు రకాలైన వేతన విధానంతో ఆలయ అర్చక సిబ్బంది జీతాలు, మిగతా ఇతర ఉద్యోగుల వలే 1వ తేదీన రాకపోవడంవల్ల అర్చకులు, సిబ్బంది ప్రతీ నెల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని అర్చక నేతలు మంత్రి దృష్టికి తీసుకుపోగా వేతన విధానం కూడా అనుకూలంగా మార్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించినట్లు అర్చక ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ చెప్పారు. మంత్రితో సమావేశమైన నేతలలో అర్చక జాక్ రాష్ట్ర కన్వీనర్ డీవీఆర్.శర్మ, ప్రధాన కార్యదర్శి దుండిగల్ ఆనంద్‌శర్మ, అర్చక ఉద్యోగ జాక్ అస్థాన పంచాంగ కర్త డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



## బరిలో 19 మంది

తేలిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల లెక్క


- నామినేషన్లు ఉపసంహరించుకున్న ముగ్గురు
- 27న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు
- 12 జిల్లాల్లో ప్రచారంపై అభ్యర్థులు, నాయకుల దృష్టి
- మద్దతుపై ఎటూ తేల్చని కాంగ్రెస్, బీఆర్‌ఎస్

6

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో మరో ప్రధాన అంకం పూర్తయ్యింది. గురువారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగా.. బరిలో నిలిచే అభ్యర్థుల లెక్కతేలింది. మొత్తం 23మంది నామినేషన్లు దాఖలు చేయగా.. పరిశీలనలో ఒకరి నామపత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఇక గురువారం ముగ్గురు అభ్యర్థులు పోటీ నుంచి ఉపసంహరించుకోగా 19మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ అభ్యర్థుల్లో బీజేపీ ప్రత్యక్షంగా అభ్యర్థిని పోటీకి దించగా.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులను బరిలో దించలేదు. ఎవరికి మద్దతిచ్చేది కూడా ప్రకటించలేదు. ఇక ఈ నెల 27న పోలింగ్ జరగనుండగా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

## రేషన్‌కార్డులపై ఆశలు



దరఖాస్తుల స్వీకరణకు మళ్లీ అవకాశం

- మీసేవ కేంద్రాల్లో మార్పులు చేర్పులకు చాన్స్
- కేంద్రాలకు పెరుగుతున్న లబ్ధిదారుల తాకిడి
- కొత్త వారే చేసుకోవాలంటున్న అధికారులు

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డుల కోసం నూతనంగా దరఖాస్తులను స్వీకరించడానికి పౌరసరఫరాల శాఖ అవకాశం కల్పించింది. ఇందుకోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశాలు ఇచ్చింది. ఇందులో భాగంగా రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణకు వెబ్‌సైట్‌లో ఆప్షన్‌ను పునరుద్ధరించింది. కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం అనేకమంది నిరీక్షిస్తుండగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసింది. దీంతో పేదలలో ఆశలు చిగురించాయి. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. వీటి ఆధారంగా అర్హులైన వారి జాబితాను సంబంధిత అధికారులు రూపొందించి గ్రామసభల్లో వెల్లడించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారి కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో, కులగణన సందర్భంగా, కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకున్న వారే మళ్లీ తాజాగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. కొత్తకార్డు, కార్డులో చిరునామా ఇతర మార్పులు చేర్పుల కోసం, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుకునేందుకు అవకాశం కల్పించింది.

### మీసేవ కేంద్రాలకు పరుగులు

రాష్ట్ర ప్రభుత్వం మీసేవ కేంద్రాల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులకు అవకాశం కల్పించడంతో అర్హులైన వారు మీసేవ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. నూతనంగా పెళ్లి అయిన వారు, పిల్లలు ఉన్నవారు ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డుల కోసం నిరీక్షించారు. ప్రభుత్వ ప్రకటనతో కొన్ని మీసేవ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించింది. వివిధ గ్రామాల్లో అధికారులు వెల్లడించిన జాబితాపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. జాబితాలో పేర్లురాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇదే అదనపుగా భావించిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు దరఖాస్తులదారుల నుంచి ప్రభుత్వం నిర్ధేశించిన ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అధికంగా డబ్బులు వసూలు చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. మీసేవ కేంద్రాల ద్వారా రూ.45 మాత్రమే తీసుకోవాల్సి ఉండగా సుమారు రూ.100నుంచి ఎక్కువగానే తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

### ఇప్పటికే నాలుగు సార్లు దరఖాస్తు చేశా..



గోనె రాజేందర్, గంగదేవిపల్లి గ్రామం, గీసుగొండ మండలం, వరంగల్ జిల్లా

రేషన్‌కార్డులో మా ఇద్దరు చిన్నారుల పేర్లు చేర్చేందుకు ఇప్పటికే నాలుగుసార్లు దరఖాస్తు చేశాను. ప్రజాపాలన, కులగణన సందర్భంగా సైతం దరఖాస్తు పెట్టుకున్నా అయినా పేర్లు చేర్చలేదు. తాజాగా మళ్లీ మీసేవ కేంద్రాల్లో రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో మళ్లీ దరఖాస్తు చేసుకున్నా. ఈసారైనా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి.


**MONTFORT SCHOOL - CBSE**
Darga Road, Fathimanagar, Kazipet, Hanumakonda.
Cell: 7901011255, 6303474352

**WANTED**
- **High School:** English, Hindi, Maths, Social
- **Middle School:** Hindi, Science
- **Primary School:** English, Social
- **Pre-Primary:** Nursery, LKG, UKG

Timings: 9am Written Test, Followed by an INTERVIEW and DEMO

Send your Resume to Email: montfortkazipet@gmail.com
Interview Date: 16-02-2025 (Sunday)


## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్య సిబ్బంది సమయం పాటించాలి
- సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి
- వైద్యాధికారులతో కలెక్టర్ సత్యశారద సమీక్ష



వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎంజీఎం, ప్రాంతీయ కంటి ఆస్పత్రి, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి, ఆయుర్వేదిక్, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కాలేజ్, వర్ధన్నపేట తదితర ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు, సాధించిన లక్ష్యాలపై గురువారం కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మాతా, శిశు సంరక్షణ కేంద్రం, టీడయాగ్నోస్టిక్ హబ్, ఎంఎల్‌హెచ్‌పీ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలన్నారు. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆస్పత్రు ల్లోనే ప్రసవాలు జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ఆస్పత్రుల్లో అవ సరమైన వారికి మందులు అందుబాటులో ఉంచి, రోగులకు అందేలా చూడాలన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం ఫలితాలు ఆలస్యంగా అందుతున్నాయని, వీటిని తగ్గించి ఫలితాల రిపోర్టు త్వరితగతిన ఇచ్చేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. పరీక్షా నమూనాలు టీ హబ్ ద్వారా త్వరగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రులలో వైద్యులు, సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు సివిల్ వర్క్స్ కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని సూపరింటెం డెంట్‌కు చెప్పారు. ఎంజీఎం ఆస్పత్రిలో శవపరీక్షల కేంద్రం మరమ్మతుల ఏర్పాట్లపై సమీక్షించి అందులో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు కిశోర్, నర సింహస్వామి, భరత్ కుమార్, పద్మావతి, రాంమూర్తి, ఎ.శ్రీనివాస్, సత్యజిత్‌రే, వైద్యాధికారులు పాల్గొన్నారు.


kotak Kotak Mahindra Bank

నోటీసు

మా వరంగల్ బ్రాంచ్ ని ఏప్రిల్ 2025లో గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నంబర్ 7-1-99/2, బాలసముద్రం రోడ్, హనుమకొండ – 506001 వరంగల్, తెలంగాణకు మారుతుందని ఇందుమూలంగా మీకు తెలియచేస్తున్నాము

ప్రస్తుతం ఉన్న లాకర్లు కూడా కొత్త చిరునామాకు మార్చబడును

ఏదైనా వివరాల కోసం బ్రాంచ్ మేనేజర్ను సంప్రదించండి.
**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.**


## కడియం అవకాశవాది



జనగామ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక ఖాయం
- సమ్మక్క బ్యారేజీలో తట్టెడు మట్టి తీయలేదు..
- నిజాలతోనే కాంగ్రెస్ నైజాన్ని బయటపెడతాం
- బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జనగామ, పెంబర్తిలో పర్యటన

6

## హామీలు నెరవేర్చడంలో సర్కారు విఫలం

- సర్కారుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది
- కాంగ్రెస్‌లోనూ అసమ్మతి మొదలు
- ఇప్పుడు ఎన్నికలొస్తే.. వంద సీట్లు గెలుస్తాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



6

## బీసీలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



సమావేశంలో మాట్లాడుతున్న నన్నపనేని నరేందర్

మట్టెవాడ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ డిమాండ్ చేశారు. వరంగల్ శివనగర్‌లోని ఒక ప్రైవేట్ పంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడారు. బీసీ కుల గణన సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ బీసీ సమాజాన్ని మోసం చేసిందని ఆరోపించారు. కుల గణన సర్వే తప్పుల తడకగా సాగిందన్నారు. 2014లో సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతంలో ఉన్న బీసీలు 2024 కాంగ్రెస్ ప్రభుత్వ సర్వే 45.5 శాతం వచ్చిందని, పదేళ్ల కాలంలో బీసీ జనాభాలో ఇంత తేడా రావడంతో బీసీలను మోసం చేయడమేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలల అవుతున్నప్పటికీ బీసీ రిజర్వేషన్లపైన, బీసీ సబ్‌ప్లాన్‌పైన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయాలేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, బీసీ సబ్‌ప్లాన్ నిధులు, బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ, చేతివృత్తులకు సహాయం, ముదిరాజ్‌లను బీసీడీ నుంచి ఏకు మార్చడం, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, పవర్ లూమ్స్ సబ్సిడీ, కుల వృత్తులకు సబ్సిడీ టూల్ కిట్లు, రాష్ట్ర వ్యాప్తంగా దోబీగాడ్ల ఆధునీకరణ చేస్తామని హామీలిచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. బీసీలకు అన్యాయం జరుగుతుంటే బీసీ మంత్రి కొండా సురేఖ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం జరిగిందని, బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. బీసీ కుల గణన సర్వేలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తక్కువ చూపి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి బూటకపు సర్వేలు, అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. బీసీలందరూ ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేశ్ బాబు, మాజీ కార్పొరేటర్ తాళ్ల ఉమాదేవి, బీఆర్‌ఎస్ నాయకులు నీలం రాజ్‌కిశోర్, మోడం ప్రవీణ్, కుందారపు రాజేందర్, నిమ్మని సంతోష్, చిలివేరు పవన్, బాల మోహన్, మోహన్, ఆరె కటిక సంఘం జిల్లా అధ్యక్షుడు గోగికార్ రవీందర్, బీసీ కులాల సంఘాల నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


**PM SHRI KENDRIYA VIDYALAYA WARANGAL**
Near Rajiv Gruhakalpa, Battupalli, Kadipikonda Vill. Kazipet, Hanamkonda

**WALK - IN - INTERVIEW**

Eligible candidates are invited to attend a Walk-in Interview for preparing a panel of teachers for appointment on a **CONTRACTUAL BASIS** against vacancies for the session 2025-26 in the following categories:

**Important Instructions:**
- Candidates must bring original documents and a set of self-attested photocopies.
- Registration closes at 10:00 AM on 19.02.2025.
- Detailed eligibility criteria and the bio-data form can be accessed from the website https://warangal.kvs.ac.in

1. PGT (English, Hindi, Mathematics, Physics, Chemistry, Biology, Computer Science),
2. TGT (English, Hindi, Sanskrit, Mathematics, Science, Social Science), Primary Teachers (PRT)
3. Sports Coach, Vocational teacher in electrical and electronics, Educational Counselor, Computer Instructor, Special Educator, Yoga Instructor

**Venue : PM SHRI KV WARANGAL, KADIPIKONDA.**
**Date : 19-02-2025 at 8:30 AM**

*Sd/- Principal*

## పార్టీల ప్రతినిధులతో సమావేశం

పర్వతగిరి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలపై మండలంలోని పలు రాజకీయపార్టీల ప్రతినిధులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీటీసీల ఓటర్‌లిస్టు, పోలింగ్‌స్టేషన్ల వివరాలను వారికి తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో మాలోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అయా పార్టీల నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, బొట్ల కనక రాజు, హర్యావత్ వినోద్, యాకూబ్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరం

దుగ్గొండి, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లంపల్లి కాలనీలో గ్రామంలో ఇటీవల డెంగీ కేసు నమోదు కావడంతో గురువరాం పల్లె దావాఖాన డాక్టర్ భరత్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి పలువురికి మందులు పంపిణీ చేశారు. ఈశిబిరంలో ఆరోగ్య సహాయకుడు రహమాన్, ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఎస్సైకి సన్మానం

దుగ్గొండి, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహించిన అనిశెట్టి విజయ్‌కుమార్ ఎస్సైగా పదోన్నతి పొందగా గురువారం పోలీసు స్టేషన్‌లో ఆయనకు సన్మానం చేశారు. 1989లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరిన విజయ్‌కుమార్ పలు స్టేషన్లలో విధులు నిర్వహించి పదోన్నతు పొందారు. ప్రస్తుతం దుగ్గొండిలో పని చేస్తూ ఎస్సైగా పదోన్నతి పొందగా ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, పీసీలు రాకేశ్, కుమార్ ఆయనను సన్మానించారు.



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

## అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

ఖానాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలోని అభయాంజనేయస్వామి ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమపూజలు, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావులు హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త కొనతం శ్రీనివాస్‌రెడ్డి-అరుణ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలోని ఎల్లమ్మ

సంగెం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆశాలపల్లి- గవిచర్ల గ్రామాల మద్యన గల శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా ఆయా రారోగ్యలతో పాడిపంటలతో ఆనందంగా గడుపాలని కోరుతూ ఆశాలపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గాదే ఎల్లయ్య-కృష్ణకుమారి దంపతులు పూజలు నిర్వహించారు.ఆలయంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ మార్యదాలకనుగుణంగా హోమాలు,అష్టోత్తరపూజలు చేసిన ఆనంతరం ఒగ్గుపూజారులు భక్తులకు పసుపు(బండారి) అందించారు. కార్యక్రమంలో డాక్టర్ విశ్వ ప్రశాంత్. విశ్వసృష్టి, ఆశా లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గాదే మురళి, బోల్లబోయిన మల్లికార్జున్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

గీసుగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎలుకుర్తిలో గల వేణుగోపాలస్వామి సహిత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పురుషోత్తమాచారి, మాజీ ఎంపీపీ సౌజన్య, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, నాగరాజు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. అనంతరం గీసుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దిడ్డి అనంత్ కుమార్తె కావ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను రేవూరి ఆశీర్వదించారు. గంగదేవిపల్లిలో చెంచు రాజు ఇంట్లో జరిగిన శుభకార్యంలో పాల్గొన్నారు. కాగా ఊకల్ మాజీ ఎంపీటీసీ అల్లం శౌరీరెడ్డి మృతిచెందగా ఆయన పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. మొగిలిచర్లలో మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవల మృతిచెందగా ఆయనను పరామర్శించారు.



వేణుగోపాలస్వామి వారికి పూజలు చేస్తున్న రేవూరి

### వివాహ వేడుకల్లో పాల్గొన్న చల్లా

గొర్రెకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పాలకుర్తి వేణుగౌడ్ కుమారుడు అరవింద్‌గౌడ్ వివాహం వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన విధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి శివ, ల్యాదెల్ల బాలు, కొండా రాధ తదితరులు పాల్గొన్నారు.

### కరపత్రాల అవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి

సంగెం: సంత్ సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అవిష్కరించారు. గురువారం హనుమకొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో నాయకులతో కలిసి అవిష్కరించిన ఆనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల అరాధ్య ధైవంగా కొలిచే సేవాలాల్ మహరాజ్ 286 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగెం మాజీ జడ్పీటీసీ గుగులోతు వీరమ్మ, డాక్టర్ రమేష్‌నాయక్, లక్మన్‌నాయక్, దేవేందర్ నాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్న పురోహితులు, భక్తులు

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీభమరాంబ సమేత సిద్ధేశ్వరాలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గ్రామస్థులు, సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది విజయ గోపాల్‌రెడ్డి దంపతులు ఉదయం అఖండ దీపారాధన, మహాగణపతి పూజా, నవగ్రహాల పూజా, పుణ్యావాచానం, హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు, హోమ పూజలను నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపనలో పురోహితులు కొమురవెల్లి దేవస్థాన పండితులు, అంగడి మఠం భువనేశ్వర్, మక్కుమతం సంతోష్‌శాస్త్రి, శివ, భిక్షయ్యశాస్త్రి సాయిశాస్త్రి, గణేష్‌శాస్త్రి, మాజీ జడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, డాక్టర్ మట్ట భారత్‌రెడ్డి, డాక్టర్ సునిత, డాక్టర్ కంది రాజేష్‌రెడ్డి, మధు, రవి, హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, ఈగ సత్యనారయణ, గోపు జయపాల్‌రెడ్డి, శివాని కరస్పాండెంట్ మోతే సమ్మిరెడ్డి, పూలక్క, తదితరులు పాల్గొన్నారు.

## చౌకదుకాణాలకు చేరని రేషన్‌బియ్యం

పర్వతగిరి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల చౌకదుకాణాలకు రేషన్‌బియ్యం గురువారం నాటికి చేరలేదు. ప్రతీ నెలా ఒకటో తేదీ నుంచి పంపిణీ ప్రారంభించి 15వ తేదీకల్లా పూర్తి చేసేవారు. కానీ ఈనెల 15వ తేదీ సమీపిస్తున్నా నేటికీ దుకాణాలకు బియ్యం చేరలేదు. దీంతో ఆయా గ్రామాల్లో రేషన్‌దుకాణాల చుట్టూ లబ్ధిదారులు ప్రదక్షిణలు చేస్తున్నారు. నేటికీ బియ్యం ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు తమతో గొడవలకు దిగుతున్నారని పలువురు డీలర్లు వాపోతున్నారు. పర్వతగిరి మండలంలో కొన్ని గ్రామాలకు రేషన్ బియ్యం వచ్చి పంపిణీ కూడా పూర్తవుతుండగా, మరికొన్ని గ్రామాల్లో మాత్రం నేటికీ చేరలేదు. గోదాముల్లో నిల్వలు లేకపోవడంతోనే బియ్యం సకాలంలో అందలేదని అధికారులు చెప్తున్నారని డీలర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బియ్యం సరఫరా అయ్యేలా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఉపాధి పనులపై సోషల్ అడిట్ ఫోరం సమావేశం

దుగ్గొండి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో 2023-2024 ఆర్థిక ఏడాదిలో 34 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం షోషల్ అడిట్ ఫోరం ఎన్నిల కోడ్ దృష్ట్యా ఎస్ హౌజ్ సమావేశం ఉంటుందని ఎంపీడీవో అరుంధతి పేర్కొన్నారు. గ్రామాలలో ఫిబ్రవరి 1 నుంచి 13 వరకు పనులపై సామాజిక తనిఖీలు చేశారని, తనిఖీలు చేసిన వివరాలను సోషల్ అడిట్‌లో తెలపడం జరుగుతుందన్నారు.



నర్సంపేటలో చర్చలో పాల్గొన్న మిల్లర్లు, హమాలీకార్మికులు

## కుదిరిన కూలీరేట్ల ఒప్పందం

నర్సంపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : హమాలీకార్మికులు, రైస్‌మిల్లర్ల మధ్య కూలీరేట్ల ఒప్పందం కుదిరిందని కార్మికసంఘాల నాయకులు మొడెం మల్లేషం, కొల్లూరి లక్ష్మీనారాయణ, గుంపెల్లి మునీశ్వర్లు తెలిపారు. గురువారం మిల్లర్లతో కార్మిక సంఘాల నాయకులు చర్చలు జరుపగా గతంలో మిల్లర్ల యజమానులు ఇచ్చిన కూలీరేట్లపై 12శాతం పెంచి ఇవ్వడానికి ఒప్పందం కుదిరిందని వారు పేర్కొన్నారు. ఇట్టి ఒప్పందం 2026 డిసెంబరు 21 వరకు వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు గందం నరేందర్, కార్యదర్శి శింగిరికొండ మాధవశంకర్, హమాలీకార్మిక సంఘాల నాయకులు చింతం యాకన్న, బొల్లి శ్రీనివాస్, సిరిపెల్లి పోశాలు, గాదం రవి, గడ్డం శ్రీనివాస్, బాస రాజేందర్, మందమల్లయ్య, గొర్రె ప్రశాంత్, రవి, జనార్ధన్, సదయ్య, రాజు, శ్రీనివాస్, దేవన్న, లచ్చిబాబు, రవికుమార్, ఈర్లరాజు, ఐలయ్య, చంద్రమౌళి, దయాకర్ తదిరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆంగ్లభాషలో రాణించాలి

నెక్కొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో ఆంగ్ల భాషలో రాణించితే ఉన్నత విద్య సులభతరమౌతుందని మండల విద్యాశాఖాధికారి రత్నమాల అన్నారు. సరోజిని నాయుడు జయంతి వేడుకలను పురస్కరించుకోని ఆంగ్లభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి వెలిగించి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి సారి ఆంగ్లభాషా దినోత్సవం నిర్వహించుటకు అనుమతి ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు ఆంగ్లభాషలో వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇంచార్జిహెడ్మాస్టర్ అనుముల శ్రీదేవి, ఆంగ్లభాషా బోధించే ఉపాధ్యాయులు వంగర లక్మణ్, వినయ్‌కుమార్ , ఐటలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయంపాలనతో క్రమశిక్షణ అలవడుతుంది



స్వయం పాలనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నెక్కొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో నిర్వహించే స్వయంపరిపాలన దినోత్సవంతో విద్యార్థుల్లో చక్రటి క్రమశిక్షణ రావడమే కాకుండా విద్యాబోధనలో వారి గురువులు పడుతున్న కష్టాలు తెలుస్తాయని మండల విద్యాశాఖాధికారి వి. రత్నమాల అన్నారు. నెక్కొండలోని ప్రాథమిక పాఠశాలల్లో గురువారం నిర్వహించిన స్వయం పాలన దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించే విద్యార్థులు ఉన్నత విద్యల్లో రాణించి వారి భవిష్యత్తు బం గారు భవిష్యత్తుగా మలుచుకుంటారని చెప్పా రు. స్వయం పాలన ఎంఈవోగా నగేష్, హెడ్మాస్టర్‌గా అబ్దుల్‌రహమాన్, ఉపాధ్యాయులుగా సారిక, రాజేష్, వేణుగోపాల్, దర్శిని, రుక్సానా, అరవింద్, వెన్నెల, అనియాఅంజుమ్, స్వాతి, సన, పీఈటీలుగా అర్జున్, హర్షకుమార్, అరుణ్ వ్యవహరించారు. నెక్కొండకు చెందిన రిటైర్డు ఏడీఈ చల్లా రఘోతంరెడ్డి విద్యార్థులకు షూస్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ జాన్‌నాయక్, ఉపాధ్యాయులు జాటోతు భిక్షపతి, భారతి, మాతలి, కుమార్‌రెడ్డి, బద్రు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని చెన్నారావుపేటలోనే కొనసాగించాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పాతముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో కొనసాగించాలని సీపీఎం ఆధ్వర్యంలో నర్సంపేట ఎంపీడీవోకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పరికి మధుకర్ మాట్లాడుతూ పాత ముగ్దుంపురంను గురిజాల గ్రామంలో కలుపటాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. గ్రామానికి ప్రత్యేక ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎనుగులతల నరేష్, జన్ను రమేష్, బాలకృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

నర్సంపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : కేంద్రం బడ్జెట్‌లో విద్యారంగానికి మోదీ సర్కారు మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పైసగణేశ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అన్నపురెడ్డిసాయి, జయందర్, అఖిల్, జీవన్, ప్రవీణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ సిరికొండ పరామర్శ

గీసుగొండ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి గురువారం వెంకటలక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించి, సదానందాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు బొట్టు శ్రీనివాస్, వర్దెల్లి రామారావు పాల్గొన్నారు. కాగా బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్యలు కూడా సదానందం ను పరామర్శించారు.

## మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

పర్వతగిరి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏనుగల్లులో బొంపెల్లి నర్సింగరావు గురువారం గుండెపోటుతో మృతిచెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈకార్యక్రమంలో నాయకులు తక్కళ్లపెల్లి నారాయణరావు, బొంపెల్లి దేవేందర్‌రావు, మోటపోతుల మనోజ్‌గౌడ్, గుండారపు సతీష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పెద్ది

దుగ్గొండి, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేకంపల్లిలో కానుగుల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఈసంపెల్లి శ్రీనుతో పాటు జన్ను అరుణ, పొన్నం వెంకన్న, సోమిడి అరుణ్‌లను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, రంపిసా రతన్ ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు తెలపండి

దుగ్గొండి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్‌లను గ్రామాల వారీగా జాబితా విడుదల చేయడం జరిగిందని అభ్యంతరాలుంటే తెలపాలని రాజకీయ పార్టీ నాయకులకు ఎంపీడీవో అరుంధతి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించగా కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 12 ఎంపీటీసీలకుగాను 65 పోలింగ్ స్టేషన్‌ను గుర్తించి వాటిని వెల్లడించడం జరిగిందన్నారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఎన్నిక

వర్ధన్నపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ వర్ధన్నపేట పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా గొదుమల మధుసూధన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తోటకూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అజీం, ఉపాధ్యక్షులుగా కంజేర్ల మహేష్, భూక్య రామన్న, కందుగుల నర్సయ్య, కార్యదర్శులుగా పడిశాల సతీష్, షైన వీరేందర్, సంయుక్త కార్యదర్శిగా ఆలకుంట సుధాకర్, ప్రచార కార్యదర్శిగా తుమ్మల శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఓర్సు ముత్యాలు, కోశాధికారిగా ఎండీ సోహెల్, కార్యవర్గ సభ్యులుగా దుబాసి కొమురయ్య, మర్రిపడిగాల ప్రసాద్, ఎండి షైబెల్లి, వంకుడోతు వెంకన్న, సపవట్ వెంకన్న, శివరాత్రి తిరుపతి, గుండే రాంశేషయ్యలు ఎన్నికయ్యారని తెలిపారు.

## కూలీలపై పడిన ధాన్యం బస్తాలు

**ముగ్గురికి తీవ్ర గాయాలు, ఇద్దరికి స్వల్ప గాయాలు**





ప్రమాదంలో గాయపడిన కవిత, కూలీలపై పడిన ధాన్యం బస్తాలు

నర్సంపేట టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రైస్‌మిల్లులో ధాన్యం బస్తాలు కూలీలపై పడడంతో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్పగాయాలైన ఘటన నర్సంపేట మండలం రాజుపేట శివారు చింతగడ్డతండాలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతగడ్డతండాలోని ఉషాకిరణ్ రైస్‌మిల్లులో ఇదే తండాకు చెందిన గుగులోతు కవిత, భూక్య స్వామి, భూక్య సాలమ్మ, అజ్మీర కవిత, బానోతు స్వామిలు పనులు చేస్తుండగా మిల్లులో నెట్టుపెట్టి ఉన్న ధాన్యం బస్తాలు ఒక్కసారిగా కూలీల మీద పడ్డాయి. దీంతో గుగులోతు కవిత, భూక్య స్వామి, భూక్య సాలమ్మలకు తీవ్ర గాయాలు కాగా, అజ్మీర కవిత, స్వామిలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108 వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన కూలీలను వరంగల్ ఎంజీఎంకు రెఫర్ చేసినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

ఖానాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : గుడుంబా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గురవారం స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం, నర్సంపేట ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని నాజీతండా, బోటిమీదితండా, మంగళవారిపేట గ్రామాల్లోని గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 57 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 1300 లీటర్ల చెక్కర పానకాన్ని ధ్వంసం చేసి ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగయ్య, నర్సంపేట సీఐ నరేష్‌రెడ్డి, ఎస్సైలు శివకృష్ణ, రజిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల్లో బావుల తవ్వకం

**రెండు పొక్లెయినర్ల సీజ్.. పలువురిపై కేసు నమోదు**

నెక్కొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అటవీ భూములో అక్రమంగా వ్యవసాయ బావుల నిర్మాణం చేపడుతున్న రెండు ప్రొక్లైనర్లను సీజ్ చేయడంతో పాటు పారెస్టు అధికారుల విధులకు ఆటకం కలిగించిన పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేసిన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగారం గ్రామ శివారు సూర్యతండా పరిసరాల్లోని అటవీ భూముల్లో రెండు ప్రొక్లెయినర్లతో పలువురు బావులు తవ్వుతున్నా రన్న సమాచారం మేరకు నర్సంపేట పారెస్టు సెక్షన్ ఆఫీసర్ సోమిరెడ్డి సరిత సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. బావుల నిర్మాణం పనులను అడ్డుకుని, ప్రొక్లెయినర్లను నర్సంపేట పారెస్టు కార్యాలయానికి తరలిస్తుండగా కొందరు వ్యక్తులు అధికారులను అడ్డుకున్నారు. ఈ విషయమై నెక్కొండ పోలీసులకు పారెస్టు అధికారులు ఫిర్యాదు చేయడంతో ప్రొక్లెయినర్లను సీజ్‌చేసి వాటి యజమానులైన జగిత్యాల జిల్లాకు చెందిన ముత్యాల శంకర్, శ్రీనివాస్, సురేష్, సూర్య తండాకు చెందిన భూక్య వీరన్న, మూడు యాకయ్యతో పాటు పలువురిపై కేసులు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత

రాయపర్తి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజునాయక్ తండా శివారు బాలు నాయక్ తండాలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలింగ్ వాహనంలో పోలీస్ సిబ్బంది ఎల్లయ్య, మధుసూద్, నరేష్‌లు తండాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించాడు. అతడి వద్ద సుమారు 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించగా అక్కడి నుంచి ఆ వ్యక్తి పారిపోయాడు. పారిపోయిన వ్యక్తి అదే తండాకు చెందిన బానోతు సూర్యంగా నిర్ధారించి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాఠశాలకు క్రీడావస్తువుల అందజేత

గీసుగొండ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎలుకుర్తి హవేలీ జెడ్పీ పాఠశాలకు లయన్స్‌క్లబ్ కనుకదుర్గ హన్మకొండ వారు క్రీడా సామాగ్రిని గురువారం అందచేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సతీష్‌చంద్ర, క్లబ్ అధ్యక్షురాలు ఉమాదేవి, సెక్రటరీ సులోచన, ఏలీషమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువులతల్లికి అవమానం

**15 ఏళ్లుగా మూలకు సరస్వతి విగ్రహం**

**పట్టించుకోలేని విద్యాశాఖ అధికారులు**







మూలకు పడిఉన్న సరస్వతి విగ్రహం, విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు నిర్మించిన గద్దె, భోగోజు ప్రసాద్‌రావు

సంగెం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): చదువుల తల్లికి తీరని అవమానం జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని కాపులకనపర్తిలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలో భోగోజు ప్రసాద్‌రావు స్వంత ఖర్చులతో మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో సరస్వతి విగ్రహాన్ని నెలకొల్పేందుకు రాతి విగ్రహం(శిల)ను తయారుచేయించారు. విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అప్పటి మండల విద్యాశాఖఅధికారితో పాటు మండల పరిషత్ అధికారుల అనుమతి తీసుకుని మండల పరిషత్ కార్యాలయం వెనుకాల విద్యవనరుల కేంద్రం ముందు భాగాన ప్రత్యేక గద్దెను నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యం వలన సరస్వతి విగ్రహాన్ని విద్యవనరుల కార్యాలయంలోగల పాత పుస్తకాల మధ్యన మూలకు పడవేశారు. విగ్రహం ముఖం కనపడకుండా గోడ వైపు పెట్టి ఉంచడంతో సరస్వతి మాతను కొలిచే అవకాశం లేకుండా పోయింది.

విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసేందుకు 2010లో ప్రయత్నం చేసినప్పటికీ అప్పటి విద్యాశాఖాధికారి తప్పిదంతో ప్రసాద్‌రావు అనుకున్న విధంగా సరస్వతి మాత విగ్రహం ప్రతిష్ఠ జరుగలేదు. ప్రసాద్‌రావు పనిచేసిన కాలంలో మండలంలోని పలువురు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేసే వారని కాపులకనపర్తి గ్రామానికి చెందిన ప్రజలు చెబుతున్నారు. మండలంలో పలువురు చదువుకున్న మేధావులు ఉన్నప్పటికీ సరస్వతి మాత విగ్రహం ప్రతిష్టకు నోచుకోకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 15 ఏళ్లుగా మూలకు పడిన సరస్వతి మాత విగ్రహం నెలకొల్పేందుకు ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.